సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

బుధవారం • 21 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 205 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad


కొలువు తీరిన ఆభరణాలు



విశాఖపట్నం బీచ్ రోడ్డులో ఓ ప్రముఖ హెూటల్‌లో డిసైర్ ఆధ్వర్యంలో ఆభరణాలు ప్రదర్శిస్తున్న యువతి.

ఫొటోగ్రాఫర్ / న్యూస్‌లీడర్

పవన్ కొత్త సినిమా



ప్రత్యేక ప్రతినిధి

బీజేపీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అసలు పవన్‌కళ్యాణ్ ఎవరు? ఇప్పటి వరకూ రాజకీయాల్లో తాడూ, బొంగరం లేదు. ప్రజాభిమానం పొందలేదు. ఏరోజు ఏం మాట్లాడతాడో ఎవరికీ తెలియదు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివేసి వెళ్ళిపోవడం తప్ప, తరువాత దాని గురించే మరిచిపోయే నైజం. ఇప్పుడు తనేదో గొప్ప నాయకుడ్ని అన్నట్టు ఆయనకు ఆయనే ఫీలయిపోయి, 80 మంది ఎంపీలను కూడగడతాను, అవిశ్వాస తీర్మానం పంపండి అని పవన్ కళ్యాణ్ ప్రకటనలు చేస్తుంటే ప్రజలు నివ్వెరపోతున్నారు. ఎన్నికలకు ముందు నరేంద్రమోడీ వెంట పెయిడ్ సర్వెంట్‌లా తిరిగి బీజేపీకి ఓటేస్తే దేశానికి ఉజ్వల భవిష్యత్ అని పదే పదే వేదికలు ఎక్కి ఉపన్యాసం చేశారు. తరువాత మోడీ రాష్ట్రానికి ఎనలేని మోసం చేస్తే మూడున్నరేళ్ళకు గాని పవన్ కళ్యాణ్‌కు గుర్తు రాలేదు. ఎప్పటికప్పుడు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన డైలాగుల్ని పలుకుతూ ప్రజల్ని మళ్ళీ నిండుగా ముంచేయడానికి పవన్ బయలు దేరినట్టు విమర్శల వర్షం కురుస్తోంది. దీనికి ఉదాహరణ ఒక్కటే.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో హుటాహుటిన

మళ్లీ మోసానికి తెర

అధికారులు రాష్ట్రానికి ఇచ్చిన హామీలు – నెరవేరినవి, నెరవేరనివి వంటి విషయాలతో పెద్దనోట్ తయారు చేశారు. అక్కడ వున్న వారంత ఈ నోట్‌ను మోడీకో, లేదా జైట్లీకో పంపిస్తారు కాబోలు..ఇంత హడావుడి పడుతున్నారు అనుకున్నారు. కానీ నోట్ తయారైన తరువాత దాన్ని పవన్ కళ్యాణ్‌కు పంపించారు. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఎంత దుస్థితిలో వుందో అర్ధం అవుతుంది. టీడీపీ ఇప్పటికీ బీజేపీకి మిత్రపక్షం. ఇప్పటికీ కేంద్ర క్యాబినేట్‌లో టీడీపీ ఎంపీలు మంత్రులుగా వున్నారు. అలాగే రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలు మంత్రులుగా వున్నారు. నిజంగా అవిశ్వాస తీర్మానం పెట్టాలనుకుంటే ఇప్పటికే మంత్రులు రాజీనామా చేయాల్సి వుంది. మంత్రి పదవులకు

మిగతా 2లో ▶

రేబాకలో అగ్ని ప్రమాదం

టైర్ల నుంచి చమురు తీస్తుండగా ఘటన

ఎన్టీఆర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

అనకాపల్లి,న్యూస్‌లీడర్: మండలంలోని రేబాక గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అక్కడి పొల్లాల్లో ఉన్న టైర్ల పరిశ్రమలో ఈ ఘటన జరిగింది. కార్మికులు నిత్యం టైర్ల నుంచి చమురు ఉత్పత్తి చేస్తుంటారు. అలా చేస్తున్న సమయంలో అగ్ని కీలలు ఎగసిపడడంతో విధుల్లో ఉన్న 9మంది కార్మికులు గాయాల పాలయ్యారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషయమంగా ఉంది. సంఘటన గురించి



తెలియగానే ఫైర్ సిబ్బంది హుటాహుటిన చేరుకుని మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

టీడీపీ నేతలు తొందర పడద్దు

రాష్ట్రం కోసం పోరాటానికి సిద్ధం

సమయం వచ్చినప్పుడు గొంతు విప్పుదాం

హెూం మంత్రి చిన రాజప్ప



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏం చేసేందుకైనా తమ అధినేత చంద్రబాబు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫెరెన్స్ అనంతరం ఆయన జిల్లా ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. బీజేపీ విమర్శలపై ప్రతివిమర్శలు చేయద్దు.. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని క్షేత్ర స్థాయిలో ప్రజల్లో తీసుకు వెళ్లమన్నారు. ప్రత్యేక హోదా గురించి కాకుండా ప్రత్యేక

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక

లీడర్

క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

లీడర్
చదవండి ! చదివించండి!!

నాలుగు వారాల తర్వాత విచారిస్తా

న్యూఢిల్లీ : ఆధార్ ఆధారిత ఓటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా బోగస్, నకిలీ ఓట్లను కట్టడి చేయవచ్చంటూ చేసిన అభ్యర్థనను నాలుగు వారాల తర్వాత విచారి స్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ పిటిషన్‌ను మార్చిలో సుప్రీం ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం పరిశీలించనుంది. న్యాయవాది, భాజపా నాయకుడు అశ్విన్‌కుమార్ ఉపాధ్యాయ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆధార్ ఓటింగ్ వ్యవస్థను అమలుచేసేలా ఎలక్షన్ కమిషన్‌కు మార్గదర్శాకాలు ఇవ్వాలని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీని ద్వారా ఎక్కువమంది ఓటింగ్ లో పాల్గొనేలా చేయడంతో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్లు 17,18 ప్రకారం నకిలీ, బోగస్ ఓట్లను కట్టడి చేసేలా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. స్థిర, చర ఆస్తులను ఆధార్‌తో లింక్ చేయడం ద్వారా అవినీతి, నల్లధనం, బినామీ లావాదేవీలను కట్టడి చేసేందుకు న్యాయశాఖ ద్వారా కేంద్రానికి సూచించాలని పేర్కొన్నారు. నకిలీ ఓట్లు వేయడం, బూత్ క్యాప్చరింగ్ వంటివి మనదేశంలో ఎక్కువగా జరుతున్నాయని, ప్రస్తుతం ఉన్న వ్యవస్థ మాత్రమే వీటిని అదుపులో ఉంచలేదని ఆయన తన పిటిషన్‌లో వివరించారు. ఆధార్ ఓటింగ్ వల్ల ఓటర్ల సమాచారం భద్రంగా ఉండటంతో పాటు వారు దేశం నలుమూలల నుంచి ఎక్కడి నుంచైనా ఓటు వేసే అవకాశం ఉంటుందన్నారు.

ఓటుకు ఆధార్ అనుసంధానంపై సుప్రీం వ్యాఖ్య



TODAY CLASSIFIEDS

పవన్ కొత్త సినిమా

(మొదటి పేజీ తరువాయి)

రాజీనామాలు చేయకపోతే అవిశ్వాసం ఎలా పెడతారు? మంత్రివర్గంలో భాగస్వాములుగా వున్నందున సమష్టి నిర్ణయాలకు వీళ్ళు కూడా బాధ్యులవుతారు. మరి వీళ్ళమీద వీళ్ళే అవిశ్వాసం పెట్టుకుంటారా? ప్రజల్ని మళ్ళీ మాయ చేయడానికి ఏదో ఒక కొత్త నాటకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడం, మాయచేయడం, ఐదేళ్ళు గడిపేయడం అలవాటుగా మారిపోయింది. అందులో భాగంగానే ఈ కొత్తనాటకం ఆరంభమైంది. దీంట్లో హీరోగా ఇప్పుడు నటించాలని టీడీపీ అనుకుంది. అంతకుమించి పవన్ రోల్ ఇంకేమీ ఉండదు.

ఇక పవన్ కళ్యాణ్ వెంట ఒక్క ఎంపీ కూడా లేరు. చివరకు రాజ్యసభ సభ్యుడైన తన సోదరుడు చిరంజీవి కూడా రాజకీయంగా పవన్ పక్షాన లేరు. 80 మంది ఎంపీలను కూడగడతానని సినిమా డైలాగులు చెబితే నమ్మేవారు లేనే లేరనేది ప్రజాభిప్రాయం.

ఇంతవరకూ పవన్‌కళ్యాణ్ ఏ సమస్య మీదా పూర్తిగా నిలబడి పోరాడలేదు. తన సినీ గ్లామర్‌తో గోరంతల్ని, కొండంతలు చేసి అభూత కల్పనలు సృష్టిస్తున్నారనడంలో సందేహం లేదు. ఉద్దానంలో కిడ్నీ రోగగ్రస్థుల గురించి హడావుడి చేశారు. కానీ తరువాత వారి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. అలాగే విశాఖ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రైవే టైజేషన్‌పై హడావుడి చేశారు? ఈ విషయాన్ని తరువాత పట్టించుకోలేదు. తనకు ఇష్టమొచ్చినపుడు ట్విట్టర్‌లోకి రావడం, ఎవరో ఒకర్ని తిట్టడం, ఏదో ఒక ప్రకటన చేయడం తప్ప, ప్రజల్ని ప్రభావితం చేయడంలో పూర్తిగా పవన్ విఫలమయ్యారన్న విషయం కొత్తగా చెప్పనవసరం లేదు. ఇప్పుడు తగుదునమ్మా అంటూ 80 మంది ఎంపీలను కూడగడతానని చెప్పడం మరింత హాస్యాస్పదం. ఎవరో ఒకరు అవిశ్వాసం పెడితే తను మార్చి 4వ సావధానంగా ఢిల్లీ వెళ్లి 80 మంది ఎంపీలను కూడగడతారట. ఎంపీలంటే జూనియర్ ఆర్టిస్టులనుకుంటున్నారో ఏమో! పవన్ కళ్యాణ్ ప్రజల్ని మళ్ళీ మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఒకసారి పవన్ మాటవిని, యావత్ ఆంధ్ర ప్రజలూ మోసపోయారు. మళ్ళీ కొత్తరంగు పులుముకొని వస్తే మాత్రం పవన్ మాటల్ని ప్రజలు నమ్ముతారా?

అంతా మీ వల్లే

నీరవ్ మోదీ రివర్స్ గేర్



ముంబై: ప్రభుత్వ రంగ బ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు వేలకోట్ల రూపాయల రుణాలు ఎగవేసి విదేశాలకు చెక్కేసిన వజ్రాల వ్యాపారి నీరవ్‌మోదీ ఎట్టకేలకు స్పందించాడు. ఈ మెగా స్కాంలో ప్రధాన నిందితుడుగా ఉన్న నీరవ్‌మోదీ పీఎన్‌బీపై ఎదురుదాడికి దిగాడు. బ్యాంకు యాజమాన్యం అత్యుత్సాహంతో వ్యవహరించి, తన దారులన్నింటినీ మూసివేసిందని ఆరోపిస్తూ బ్యాంకు యాజమాన్యానికి ఒక లేఖ రాశాడు. పీఎన్‌బీ తనపై అన్నీ తప్పుడు ఆరోపణలు చేసిందనీ, ఇప్పటికైనా ఫైర్‌స్టార్ గ్రూపునకు చెందిన విలువైన ఆస్తులను విక్రయించి, బకాయిలు తీర్చే అవకాశం ఇవ్వాలని కోరాడు. దేశంలో అతిపెద్ద బ్యాంకింగ్ కుంభకోణంగా దీన్ని పేర్కొనడం వాస్తవ దూరమైందన్నాడు. తన దేశీయ వ్యాపారం విలువను సుమారు 6,500 కోట్ల రూపాయలుగా అంచనా వేసిన మోదీ వీటితో తన మొత్తం బకాయిలను తీర్చగలిగేవాణ్నీ, కానీ తన బ్యాంకు ఖాతాలు, ఆస్తులు స్వాధీనం చేసుకోవడంతో ఇపుడిక సాధ్యం కాదని తన లేఖలో పేర్కొన్నాడు. ప్రభుత్వ రంగ బ్యాంకు పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు వేలకోట్ల రూపాయల రుణాలు ఎగవేసి విదేశాలకు చెక్కేసిన వజ్రాల వ్యాపారి నీరవ్‌మోదీ ఎట్టకేలకు స్పందించాడు. ఈ మెగా స్కాంలో ప్రధాన నిందితుడుగా ఉన్న నీరవ్‌మోదీ పీఎన్‌బీపై ఎదురుదాడికి దిగాడు. బ్యాంకు యాజమాన్యం అత్యుత్సాహంతో వ్యవహరించి, తన దారులన్నింటినీ మూసివేసిందని ఆరోపిస్తూ బ్యాంకు యాజమాన్యానికి ఒక లేఖ రాశాడు. పీఎన్‌బీ తనపై అన్నీ తప్పుడు ఆరోపణలు చేసిందనీ, ఇప్పటికైనా ఫైర్‌స్టార్ గ్రూపునకు చెందిన విలువైన ఆస్తులను విక్రయించి, బకాయిలు తీర్చే అవకాశం ఇవ్వాలని కోరాడు. దేశంలో అతిపెద్ద బ్యాంకింగ్ కుంభకోణంగా దీన్ని పేర్కొనడం వాస్తవ దూరమైందన్నాడు. తన దేశీయ వ్యాపారం విలువను సుమారు 6,500 కోట్ల రూపాయలుగా అంచనా వేసిన మోదీ వీటితో తన మొత్తం బకాయిలను తీర్చగలిగేవాణ్నీ, కానీ తన బ్యాంకు ఖాతాలు, ఆస్తులు స్వాధీనం చేసుకోవడంతో ఇపుడిక సాధ్యం కాదని తన లేఖలో పేర్కొన్నాడు.

TODAY CLASSIFIEDS

టీడీపీ నేతలు తొందర పడద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్యాకేజీ, వెనుకబడిన జిల్లాల నిధుల గురించి మాత్రమే మాట్లాడండి అని పేర్కొన్నారు. అవసరమైతే గొంతు విప్పుదాం. తొందరపడొద్దు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటానికైనా సిద్ధం. అవిశ్వాసానికి కావాల్సినంత మంది ఎంపీల మద్దతు తానుకూడగడతానని పవన్‌కల్యాణ్ చెప్పిన నేపథ్యంలో.. జగన్‌కు తన నిబద్ధతను నిరూపించుకునే సమయం వచ్చిందన్నారు. భాజపా నేతలు మిత్రపక్షమైన తెదేపాపై విమర్శలు చేయడం తగదని చినరాజప్ప సూచించారు. సోమువీర్రాజు, పురంధేశ్వరి వంటి వారు భాజపా అధిష్ఠానం ఆదేశాలు కూడా పక్కన పెట్టి విమర్శలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. జిల్లా టీడీపీ ముఖ్యనేతలు ఎంఎల్‌ఏలు బండారు.సత్యన్నారాయణమూర్తి, వాసుపల్లి. గణేష్‌కుమార్, ఎంఎల్‌సీ ఎంవీవీఎస్ మూర్తి, రూరల్‌జిల్లా అధ్యక్షుడు బుద్ద.నాగజగదీశ్వర్రావు, పార్టీ ప్రధానకార్యధర్శి చోడె.వుంకట పట్టాభిరామ్, పల్లా.శ్రీనివాస్ సమీక్షలో పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం : రాష్ట్ర ప్రయోజనాలే తెదేపా ప్రధాన అజెండా అని ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విభజన హామీల పట్ల ఏ పార్టీల అజెండా ఎలా ఉన్నాసరే. మనం మాత్రం ప్రజల మనోభావాలకు అనుగుణంగా వెళ్దామని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. అమరావతిలో నిర్వహించిన తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. వైకాపా రోజుకోమాట మాట్లాడుతోందని, కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టగానే బాగుందని తొలుత పొగిడింది వైకాపానే అని అన్నారు. ప్రత్యేక హోదా విషయంలో తెదేపా ఎక్కడా రాజీపడలేదన్న చంద్రబాబు.. హోదాకు బదులుగా సమానమైన ప్యాకేజీ ఇస్తామంటేనే సరే అన్నానని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా ద్వారా వచ్చే ప్రయోజనాలు మనకు దక్కాల్సిందేనని, అప్పటి ప్రధాని మన్మోహన్ ఏపీకి ఏయే ప్రయోజనాలు సమకూరుస్తామని హామీ ఇచ్చారో అవన్నీ రాష్ట్రానికి దక్కాల్సిందేనని అన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ ప్రత్యేక హోదాను ఓ సెంటిమెంట్‌గా ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

ఏప్రిల్ 1న ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక

విశాఖపట్నం: ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 1వ తేదీన మద్దిలపాలెం కళాభారతిలో ఆర్యవైశ్య వధూవరుల పరిచయ మహాసభ నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు పాలూరి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్యవైశ్యులు తమ కుటుంబాల్లో పెళ్ళి కావలసిన యువతీ, యువకుల వివరాలను ముందుగా నామమాత్రపు రుసుముతో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన గల సంఘం కార్యాలయం మార్చి 20వ తేదీలోగా నమోదు చేసుకోవాలని కోరారు.

విద్యుత్ సరఫరా నిలిపివేస్తాం

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యవేదిక



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: రాష్ట్ర వ్యాప్తంగా అంధకారంతో ప్రజలకు జరగబోయే ఇబ్బందులకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహిస్తుందని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యవేదిక నాయకులు ఆర్కేఎస్వీకుమార్ హెచ్చరించారు. ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతున్న సందర్భంగా నగరంలో జీవిఎంసీ గాంధీ విగ్రహం ధరి విద్యుత్ కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించడంలో జాప్యంచేసే సహించేది లేదన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వున్న ట్రాన్స్ కొ, జెన్‌కొ, డిస్కంలలో పనిచేస్తున్న 23వేల మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల21వ తేదీ బుధవారం నుండి విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వెల్లడించారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులుకు పీస్‌రేట్ విధానాన్ని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని తదితర డిమాండ్లపై గత 6 నెలలుగా అనేక రూపాల్లో ప్రభుత్వానికి విన్నవించుకున్న ఫలితం లేకపోవడంతో ఈ నిరధిక సమ్మెకు సిద్దంమయ్యామన్నారు. సిఐటీయూ నాయకులు జగ్గునాయుడు మాట్లాడుతూ విద్యుత్‌యాజమాన్యాలుగాని, చంద్రబాబు ప్రభుత్వం కాని పట్టించుకోవకపోవడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్‌లుకు కొమ్ముకాసే యోచన మానుకుని ప్రభుత్వం తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరుశురాం, కేదారిశ్వరీ, శారధ, అచ్చెంనాయుడు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రయోజనాలుపై వైసీపీ పోరాటం

వైసీపీ నాయకులు కోలాగురువులు

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: విభజన చట్టంలో అంశాలు, ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు తుంగలో తొక్కాయని వైసీపీ దక్షిణ నియోజక వర్గం నాయకులు కోలాగురు వులు మండిపడ్డారు. అల్లిపురం మనోరమ థియేటర్ ప్రాంతంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలు రాబోట్టుకోవడం లో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారన్నారు. నష్టపోయిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు కల్పిస్తామని అధికారం చేపట్టాక మోడీ మడంతిప్పడం దుర్మార్గమన్నారు. వాల్తేర్ డివిజన్ నుండి అత్యధిక ఆదాయం వస్తున్న విశాఖకు రైల్వేజోన్ ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదన్నారు. కేంద్రం రాష్ట్రానికి చేసిన అన్యాయంపై వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్రంగా స్పందించారన్నారు. ఎంపీలతో రాజీనామచేయిస్తున్నారని, ఆ విధంగానే టీడీపీ కూడా పయనించాలన్నారు.

కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు వైసీపీ పోరాటం తీవ్రతరం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జాన్‌వెస్లీ, తోట పద్మావతి, ఎ. కనకరెడ్డి, లందారమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలంకరణతోనే మహిళకు అందం

డిసైర్ నిర్వాహకురాలు అనితా అగర్వాల్

డిసైర్ ఆధ్వర్యంలో వస్త్ర ప్రదర్శన



ప్రదర్శనను తిలకిస్తున్న సందర్శకులు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: వస్త్ర, ఆభరణాల అలంకరణతోనే మహిళకు అందమని డిసైర్ ఎగ్జిభిషన్ నిర్వాహకురాలు అనితాఅగర్వాల్ అన్నారు. మంగళవారం నోవాటెల్ హొటల్లో మగువల అందాలకు సరిపడే వస్త్రాలు, ఆభరణాల స్టాల్స్ డిసైర్ ఎగ్జిభిషన్ పేరుతో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండురోజులపాటు నిర్వహించే ఎగ్జిభిషన్ లో డిల్లీ, గుజరాత్, సూరత్, అహ్మదాబాద్, బెంగుళూరు,హైదరాబాద్ వంటి నగరాలలో గత 20ఏళ్ళుగా ఈఎగ్జిభిషన్ నిర్వహించి తొలిసారిగా విశాఖలో ఏర్పాటుచేశామన్నారు. మగువల మనసుదోచే ప్రఖ్యాత డిజైనర్లకు చెందిన బ్రైడల్‌శారీస్, డిజైనర్‌చీరలు, కుర్తీస్, టాప్స్, డాజ్జిలింగ్ జ్యూయలరీ, లగ్జరీ బ్రైడల్ కోటురే, సన్సేషనల్ ట్రౌసెస్, ఉప్పాడ, డిజైనర్ డ్రెస్‌మెటీరియల్స్, చందేరీశారీస్, వన్‌గ్రాం జ్యూయలరీ, పాదరక్షలు, హ్యాండ్‌బ్యాగ్స్, ఆర్టిఫిషియల్ ఫ్లవర్స్, లాంకాలీస్, ఫిష్ కట్, అంబరిల్లా డ్రెస్సెస్ తోకూడిన 64స్టాల్స్‌ఏర్పాటు చేశామన్నారు.

సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలి

విశాఖజిల్లా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటీయూ

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం ద్వారా ఏర్పాటైన బోర్డు నుంచి అమలు కావల్సిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని విశాఖజిల్లా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ) నగర కార్యదర్శి వెంకట్రావ్ డిమాండ్ చేశారు. అక్కయ్యపాలెం కార్మిక శాఖ కార్యాలయంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఆయన మీడియా మాట్లాడుతూ వెల్ఫేర్‌బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులందరికీ గుర్తింపుకార్డులివ్వాలన్నారు. పెండింగ్‌లో వున్న అన్ని రకాల క్లయములను వెంటనే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నుంచి అక్రమంగా తీసుకున్న మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లించాలన్నారు. ప్రమాద మరణం, సహజ మరణం, అంగవైకల్యాలను సంబంధించిన క్లయములను చంద్రన్న బీమా నుండి కాకుండా నేరుగా బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నుండి అమలు చేయాలని కోరారు. ప్రమాద మరణానికి రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ. 3 లక్షలుకు పెంచి, వివాహానికి ఇచ్చే బహుమతిని రూ. 50వేలకు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు అనసూయ, శ్రీనివాసరావు, పైడిరాజు, పెంటరావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బిల్డింగ్ కార్మికులు

చిన్నారిని ఆదుకోండి

ఆరేళ్ల బాలికకు క్యాన్సర్

వేడుకుంటున్న నాయనమ్మ, తాత



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఆడు తూ..కేరింతులు కొడుతూ అమ్మఒడిలో ఆడుకో వల్సిన పసిమెగ్గ ఆరేళ్ళ చిన్నారిని కాన్సర్ మహ్మారి వ్యాపించి ఆ మెగ్గను తుంచాలని కాపుకాసింది. కాన్సర్ వ్యాధిపై గత మూడేళ్ళుగా పెందుర్తి కృష్ణరాయ పురంలో వుంటున్న ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఒక్కకానొక్క కుమారుడు అన్నుకుమార్ పోరాడుతూ వున్నాడు. ఆ చిన్నారిని బతికించుకోవడానికి ఆ నిరుపేద తల్లిదండ్రులు మొక్కని దేవుడు లేడు. ఆ చిన్నారిని కాపాడుకోవాలని దాతృత్వం కలిగిన దాతలు కోసం మంగళవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో చిన్నారి అన్నుకుమార్ నాయనమ్మ చంద్రమణి నాయక్, తాత ఎస్‌సీ నాయక్‌లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాబు వివరాలు వెల్లడించారు. 2016లో కాళ్ళు, చేతులు నొప్పి రావడంతో ఆసుపత్రిలో చూపించగా ట్రీట్‌మెంట్ జరుగుతుంగా ఇంకా తరుచూ రావడంతో వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించగా కాన్సర్ వుందని తేలిం దన్నారు. రోజు జీవనానికి అతి కష్టం మీద వున్న తమకి మళ్ళీ ఈ కాన్సర్ వ్యాధి నయం చేయాలంటే 2 లక్షలు ఖర్చుఅవుతుందని డాక్టర్లు ఎస్టిమేషన్ ఇచ్చారన్నారు. ఇప్పుడు బాబు తల్లిదండ్రులతో రాయవెల్లూరి కాన్సర్ ఆసు పత్రిలో వైద్యం పొందుతు న్నాడన్నారు. విరాళం ఇవ్వదలిచిన వారు ఎస్.సి. నాయక్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వేపగుంట బ్రాంచ్ అకౌంట్ నెంబరు 10932483518 కు లేదా ఎ. బాస్కరరావు స్టేట్ బ్యాంకు దొండపర్తి బ్రాంచ్ అకౌంట్ నెంబర్ 10667484320 పంపి చిన్నారిని కాపాడాలని కోరారు. తమ ఫోన్‌నెంబర్లు 90528 73191, 9398773299 సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో సామాజికవేత్త చిన్నారి బంధువు ఎ. బాస్కర్‌రావు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణజపం మరుజన్మసుకృతం

వేదపండితులు సుబ్రహ్మణ్యశాస్త్రి




బ్రోచర్ ఆవిష్కరిస్తున్న అయ్యన్నపంతులు, తదితరులు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: లక్ష్మీనారాయణ మంత్ర జపం దేవతారాధన వలన సకల పాపాలు తొలగి పవిత్ర మరుజన్మప్రాప్తి కలుగుతోందని వేదపండితులు సుబ్రహ్మణ్యశాస్త్రి తెలిపారు. మంగళవారం స్థానిక హొటల్లో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28తేదీన సహస్రపూర్ణ చంద్రదర్శన మహొత్సవం కళాభారతిలో జరుగుతోందన్నారు. ఈకార్యమ్ర గొప్పతనాన్ని వివరిస్తూ 82 సంవత్సరాల వయస్సు కలిగిన దంపతులు ఈ వైదిక కార్యక్రమం చేయడానికి అర్హులన్నారు. ఈ మొత్తం కాలంలో కొన్ని శూన్యమాసాలుం డటం వలన 83సంవత్స రాలు నిండితే పరిపూర్ణంగా అర్హులవుతారన్నారు. 60సంవత్సరాలు నిండితే ఉగ్రరథ వాంతి, 70సం.లు నిండితే భీమరథశాంతి, 78సం,లు నిండితే విజయరథశాంతి చేయుటకు అర్హులవుతారని తెలిపారు. తిది, వార, నక్షిత్ర, కరణ, యోగాల కనుగుణంగా ఈ కార్యక్రమం చేస్తామన్నారు. గణపతిపూజతో ప్రారంభంచేసి మండపా రాదన, హొమం, జపం, సూర్య నమస్కారాలు, సప్తశనిపారాయణ, ఆయుష్ హొమం, లక్ష్మీనా రాయణహొమం, పూర్ణాహుతి, మండపు ద్వాసనలతో పాటు శతస్నిత్రస్నానం, వరుణదేవతను ఆరాధన చేస్తూ వివిదనదుల నీరు కలసంలో పోసి ప్రభోత్స జననశాంతి వంటి విశిష్టమైన కార్య క్రమాలు చేయడం ఈకార్యక్రమ విశేషమన్నారు. ఈ పవిత్రజలం తలపై పడినవారు పవిత్రులవుతారని అందరూ ఈకార్యమ్రానికి హాజరవ్వాలన్నారు. ఆశిర్వచనం, దంపతులపూజ, దీక్షవిరమణతో కార్యక్రమం ముగుస్తోందన్నారు. ఇంతటి మహొత్తర కార్యక్రమాన్నిచేయడానికి అర్హులైన యుద్దనపూడి అయ్యన్నపంతులు దంపతులు దేవతా పుత్రులని, ఇదివారి పూర్వజన్మసుకృతమని కొనియాడారు. అయ్యన్నపంతులుమాట్లాడుతూ ఈకార్యక్రమంలో తొలి అంశం 25, 26 తేదీలలో పెందుర్తి సాదు మఠం దగ్గర మహాకామేశ్వరీ పీఠం ప్రాంగణం లోప్రారంభ కార్యక్రమాలు, గురుప్రార్ధన వంటివి జరిపి 28తేదీన మహసభ నిర్వహిస్తున్నామన్నారు. 28సాయింత్రం జరగబోవు కార్యక్రమానికి ధార్మిక పరిషత్ ఏపీ రాష్ట్ర డైరెక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి, యార్లగడ్డ.లక్ష్మీప్రసాద్, ఎంఎల్ఏలు బండారు. సత్యన్నారాయణమూర్తి, గణబాబు, ప్రముఖ వ్యాపారవేత్తలు మావూరు.వెంకటరమణ, నవీన్‌కుమార్ వంటి ప్రముఖులు హాజరవుతారన్నారు.

చిరులానే పవన్ పతనం

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తన అన్న చిరంజీవిలా రాజకీయ మనుగడ కోల్పోతాడు. మోడి దగ్గర మన చంద్రుల ఆటలు సాగవు. కేంద్రంతో తగవులు పడి, అవిశ్వాసం పెడతామని బెదిరించి ఏమీ సాదించలేం. సామరస్యంగా సమస్యను పరిష్కరించుకుంటే మరలా చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతాదన్నారు. పవన్ కళ్యాణ్ వల్ల టీడీపీకి 2019 ఎన్నికల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, చిరువోలు. సునీత, వదలి. రాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ తీరు అభినందనీయం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: గాజువాకలోని మాధురి వైన్స్ విషయంలో ఎక్సైజ్ అధికారులు వ్యవహరించిన తీరు అభినందనీయమని గాజువాకకు చెందిన సహ చట్టం కార్యకర్త ఎం.కాశి(అప్పారావు) అన్నారు. రిపబ్లిక్ డే రోజున నిబంధనలకు విరుద్దంగా ఆటో నగర్‌లో బెల్టుషాపు నిర్వహించే ఒక మహిళకు ఆ షాపు యజమాని 6 కేసులు మద్యం విక్రయించగా, ఆమె వ్యాపారం సాగించిందన్నారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న ఎక్సైజ్ సీఐ దాడి చేసిన సమయంలో ఆమె తాను మాధురి వైన్స్‌లో సరుకు కొనుగోలు చేసినట్టు అంగీకరించిందన్నారు. ఇది తెలుసుకున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామచంద్రరావు ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేదీ వరకు షాపును సీజ్ చేశారని చెప్పారు. అధికార పార్టీ అండదండలతో ఇష్టాను సారం మద్యం వ్యాపారం సాగిస్తున్న ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవడం స్వాగతించదగ్గ పరిణామమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

గంగపుత్రల దీక్షకు ఊరట

వచ్చే బడ్జెట్‌లో ప్రకటనకు కృషి చేస్తాం

హోంమంత్రి చిన్నరాజప్ప , ఎమ్మెల్యే వాసుపల్లి హామీతో తాత్కాలిక విరమణ



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: మత్స్యకారులు గత 56 రోజులుగా చేస్తున్న దీక్షను హోంమంత్రి చిన్నరాజప్ప, దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన హామీ మేరకు ఎస్టీ సాధన సమితి నాయకులు దీక్షను తాత్కలికంగా ఉపసంహరించారు. ఫిషింగ్ హార్బర్ గేటు వద్ద మంగళవారం 56వ రోజు రిలే నిరహార దీక్ష శిబిరానికి హోంమంత్రి, ఎమ్మెల్యే సంఘీభావం తెలియజేశారు. ఈ మేరకు వారు మత్స్యకార నాయకులుగా హామీ ఇచ్చారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో కానీ అంతకన్నా ముందే చంద్రబాబుతో మాట్లాడి మత్స్యకారులను ఎస్టీలో చేర్చేవిధంగా కృషి చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు ఒక్కొటిగా నిలబెట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. దీనికి అంగీకరించిన నాలుగు జిల్లాల మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు దీక్షను విరమించుకున్నారు.



హామీ పై నమ్మకం లేదు..

మత్స్యకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీపై ఇప్పటి వరకు స్పందన లేకపోగా ఇప్పుడు తాత్కలికంగా మంత్రి, ఎమ్మెల్యేలతో నోటి మాట ద్వారా హామీ ఇచ్చి మళ్ళీ మబ్బిపెట్టడంపట్ల నమ్మకం లేదని వైసీపీ నాయకురాలు గరికిన గౌరీ తెలిపారు. మత్స్యకార మహిళలతో కలిసి దీక్షను కొనసాగించారు. హరిజనులు, గిరజనలుకు బయపడినవారు ఎన్నికల ముందు హామీ ఎందుకు ఇచ్చారని ప్రశ్నంచారు. మంత్రి చిన్నరాజప్ప ఇచ్చిన హామీలో ఎక్కడ కూడా స్పష్టంగా ఎస్టీలో చేర్చాడానికి కృషి చేస్తామని చెప్పలేదని, కేవలం డిమాండ్లను తీసుకువెళ్తామని చెప్పి వెళ్ళిపోయారన్నారు.

-వైసీపీ నాయకురాలు గరికిన గౌరీ

సీఐఐ సదస్సును విజయవంతం చేయండి

అధికారులుకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సూచనలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు ఈ నెల 24 నుండి 26వ తేది వరకు మూడు రోజుల పాటు జరగనున్నందున ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో లైజన్ అధికారులతో సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రెండు సార్లు భాగస్వామ్య సదస్సును ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించడం జరిగిందని, అదే విదంగా ఈ సంవత్సరం జరగబోయే మూడవ సదస్సును కూడా అత్యంత ఉత్సాహంతో పని చేయాలన్నారు. భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటున్న ఈ సదస్సులో దేశ విదేశాల నుండి సుమారు 2వేల మందికి పైగా డెలిగేట్స్ హాజరౌతున్నారన్నారు. ముఖ్యమైన ప్రతినిధులందరుకు లైజన్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, సంబందిత లైజన్ అధికారులు వారికి కేటాయించిన వాహనంతో ఎయిర్ పోర్టు దగ్గర నుండి వారికి హోటల్స్ అకామిడేషన్ ఎక్కడ ఏర్పాటు చేసినది దగ్గర ఉండి చూడాలన్నారు. ప్రతినిధులు తిరిగి వెళ్లు వరకు వారితో ఉండాలన్నారు. ప్రోటోకాల్ పాటించడం, మంచి అణకువ, క్రమశిక్షణతోపాటు టైమ్ మెయింటెయిన్ చేయాలన్నారు. సదస్సుకు వచ్చే ప్రతినిధులకు ఈ ఈవెంట్ గుర్తుండిపోయే విధంగా ఆతిధ్యాన్ని అందించాలన్నారు. లైజన్ అధికారులు ఫార్మల్ డ్రస్ కోడ్‌తో నీట్ గా మెయింటెయిన్ చేయాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం నగరంలో పర్యా టక ప్రాంతాలను చూసేందుకు టూరిజం శాఖ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నదని, ఆసక్తి గల ప్రతినిధులను దగ్గర ఉండి తీసుకు వెళ్లాల్సిన భాద్యత ఉందన్నారు. మొదటి రోజు 24వ తేది సాయంత్రం ఎం . ఎం ఉడా పార్కులో ముఖ్యమంత్రి డెలిగేట్స్‌కు డిన్నర్ ఏర్పాటు చేస్తున్నారని, అక్కడ ఎటువంటి లోటు పాట్లు జరగకుండా చూడాలన్నారు. రెండవ రోజు 25వ తేది సాయంత్రం నొవోటల్ హోటల్ లో సి.ఐ.ఐ. సంస్థ ప్రతి నిధులు డిన్నర్ ఏర్పాట్లను చేస్తున్నారన్నారు. డి.సి.పి ఫకీరప్ప మాట్లాడుతూ భాగస్వామ్య సదస్సుకు పగడ్బందిగా పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర మొత్తం మూడు వేలకు పైగా సి.సి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సదస్సు ప్రాంగణంలో 78 సి.సి. కెమెరాలను పెట్టడం జరిగింద న్నారు. నగరంలో గల 7 చెక్ పోస్టులలో ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేసామన్నారు. సుమారు 2,500 మంది పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తూ సదస్సు పరిదిలో 800 మంది పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి.సృజన, జిల్లా రెవెన్యూ అధికారి సి.చంద్ర శేఖర రెడ్డి, ప్రోటోకాల్ అధికారులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం
శుక్లపక్షం

శు.షష్ఠి రా. 3:50 వరకు
అశ్విని మ. 1:50 వరకు
వర్జ్యం ప.9:52 నుండి 11:28 వరకు
మరల రా.11:17 నుండి 12:50 వరకు
దు.ము: ప.11-44 నుండి 12-35 వరకు
రా.కా: మ .12-07 నుండి 1-40 వరకు

చారిత్రక సంబంధం

భారత్, ఇరాన్ మధ్య ఎన్ని విభేదాలు ఉన్నా, పరస్పర అవసరాలూ ఉన్నాయి. ప్రపంచంలోని చమురు నిలువల్లో ఇరాన్‌ది మూడవ స్థానం. సహజవాయువు నిలువల్లో రెండవ స్థానంలో ఉన్నది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఈ శిలాజ ఇంధనాలను అమ్ముకోవడం ఇరాన్‌కు కష్టంగా ఉన్నది. మరోవైపు భారత్ ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ కనుక, ఇంధన అవసరాలు భారీగా ఉన్నాయి. అయితే రెండు దేశాల మధ్య సంబంధాలను వాణిజ్యావసరాలకే పరిమితం చేయకూడదు. ఈ మైత్రి అంతకు మించిన విస్తృతి గలది. భారత ఇరాన్ స్నేహ బంధం ఎన్ని అవరోధాలు తలెత్తినా కాలపరీక్షకు తట్టుకొని నిలుస్తుందని రౌహానీ పర్యటన ద్వారా మరోసారి స్పష్టమైంది. 2016లో ప్రధాని మోదీ చేపట్టిన ఇరాన్ పర్యటనకు కొనసాగింపుగా రౌహానీ సందర్శన రెండు దేశాల అనుబంధాన్ని మరింత దృఢపరిచింది. రౌహానీ పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య తొమ్మిది ఒప్పందాలు కుదిరాయి. ఇరాన్‌లోని చబహర్ రేవును భారత్ అభివృద్ధి చేయడంపై ముందడుగు పడ్డది. సుంకాల రద్దు, నేరస్థుల అప్పగింత, వ్యవసాయరంగంలో సహకారం మొదలైన అంశాలపై ఒప్పందాలు కుదరడంతోపాటు, భిన్నరంగాలలో సంబంధాలను పటిష్ఠం చేసుకోవాలని రెండు దేశాలు నిశ్చయించాయి. భగభగలాడుతున్న పశ్చిమాసియా యుద్ధ క్షేత్రాలను చూసినప్పుడు, ఈ రెండు దేశాలు భిన్న విదేశాంగ విధానాలను కలిగి ఉండి కూడా చేతులు కలుపడం ఆశ్చర్యం కలిగిస్తుంది. సిరియా కేంద్రంగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ప్రజ్వరిల్ల వచ్చుననే కథనాలు పశ్చిమ దేశాల పత్రికల్లో వస్తున్నాయి. ఇప్పటికే పలు చోట్ల ఇరాన్, సౌదీ అరేబియా ఘర్షణ పడుతున్నాయి. ఇరాన్‌ను దెబ్బతీయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. అయినప్పటికీ రౌహానీ పర్యటన విజయవంతం కావడం విశేషం. ప్రధాని మోదీ 2016లో సౌదీ అరేబియా పర్యటించి ఆ దేశంతో మైత్రిని పటిష్ఠం చేసిన ప్రధాని మోదీ ఇటీవలే ఇజ్రాయెల్‌ను సందర్శించారు. ఈ రెండు దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తూనే, వీరికి బద్ధ శత్రువైన ఇరాన్ నేతకు ఆహ్వానం పలుకడం దౌత్య రంగంలో భారత్ పాటిస్తున్న సమతూకానికి నిదర్శనం. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎప్పుడూ ఒకే తీరుగ లేవు. ఒకదశలో అమెరికా ఒత్తిడి మూలంగా భారత్ ఒక దశలో ఐక్యరాజ్యసమితిలో ఇరాన్‌కు వ్యతిరేకంగా ఓటు కూడా వేయవలసి వచ్చింది. అయినప్పటికీ ఈ అనుబంధం అనేక ఎత్తుపల్లాలను చవిచూసి కూడా కాలపరీక్షకు నెగ్గి దృఢంగా నిలువడమే విశేషం. భారత్, ఇరాన్ మధ్య ఎన్ని విభేదాలు ఉన్నా, పరస్పర అవసరాలూ ఉన్నాయి. ప్రపంచంలోని చమురు నిలువల్లో ఇరాన్‌ది మూడవ స్థానం. సహజవాయువు నిలువల్లో రెండవ స్థానంలో ఉన్నది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఈ శిలాజ ఇంధనాలను అమ్ముకోవడం ఇరాన్‌కు కష్టంగా ఉన్నది. మరోవైపు భారత్ ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ కనుక, ఇంధన అవసరాలు భారీగా ఉన్నాయి. అయితే రెండు దేశాల మధ్య సంబంధాలను వాణిజ్యావసరాలకే పరిమితం చేయకూడదు. ఈ మైత్రి అంతకు మించిన విస్తృతి గలది. భౌగోళిక రాజకీ య ప్రాధాన్యం గలది. పాకిస్థాన్ మీదుగా అరేబి యా సముద్రంలో అంచును తాకుతున్నది. వన్ బెల్ట్ వన్ రోడ్ పేర చైనా పట్టు మరింత బిగుస్తున్నది. దీంతో భారత్‌కు మధ్య అఫ్ఘానిస్థాన్ మీదుగా మధ్య ఆసియాతో, రష్యాతో, యూరప్‌తో వాణిజ్య సంబంధాలు సాగించడానికి అవరోధాలు ఏర్పడుతున్నాయి. ఈ చైనా అడ్డుగోడను దాటి పోవడానికి ఇరాన్ అనువైన ద్వారంగా భారత్ భావిస్తున్నది. అయితే అమెరికా- ఇజ్రాయెల్ కూటమితో పెరుగుతున్న చెలిమి మూలంగా ఇరాన్‌తో స్నేహం ఎట్లా ఉంటుందో అనే అనుమానాలు ఉండేవి. కానీ ఈ అనివార్యతను గుర్తించిన అమెరికా ఇరాన్‌తో భారత్ సంబంధాలకు అడ్డుపడబోమని ప్రకటించింది. భారత్ చబహర్ రేవును అభివృద్ధి చేయడం ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలను ఉల్లంఘించడం కాదని అమెరికా విదేశాంగ మంత్రి రెక్స్ టిలర్‌సన్ గత ఏడాది అక్టోబర్‌లో మన దేశం సందర్శించిన సందర్భంగా స్పష్టం చేశారు. దీంతో భారత ఇరాన్ సంబంధాలపై నీలినీడలు తొలగిపోయాయి. భారత్‌కు ఇరాన్‌తో చారిత్రక అనుబంధం ఉన్నది. రాజకీయ సంబంధాలకు మించిన సామాజిక, సాంస్కృతిక బంధాలు పెనవేసుకుపోయి ఉన్నాయి. వేష భాషల్లో కానీ, ఆహార విహారాదుల్లో కానీ, భారత జీవనంలో పర్షియా ప్రభావం గుర్తించలేనంతగా మిళితమైంది. భారతీయ భాషల్లో పార్శీ పదాలు కలిసిపోయినట్టే ఆహార పదార్థాలు మన సొంతమైపోయాయి. బిర్యానీ, సమోసా, జిలేబీ వంటి ఆహార పదార్థాలు మనవి కాదంటే నమ్మడం కష్టం. తాజ్ మహల్ మొదలుకొని కుతుబ్‌షాహీ సమాధుల వరకు అనేక నిర్మాణాలు భారత పర్షియన్ వాస్తు కళా సమ్మేళనానికి చారిత్రక సాక్ష్యాలుగా నిలుస్తాయి.

నైపుణ్యాభివృద్ధి వేగం పెరగాలి



ప్రపంచస్థాయి ఐటీ, సాఫ్ట్‌వేర్ సంస్థలు తమ కార్యకలాపాల నిర్వహణకు హైదరాబాద్‌ను ముఖ్య కేంద్రంగా ఎంచుకున్నాయి. ఈ తరుణంలో వీటిద్వారా రాష్ట్ర యువత అధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేలా చూడాలి. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని యువత ఆకళింపు చేసుకునేందుకు, అనుసరించేందుకు కావలసిన 21వ శతాబ్దపు నైపుణ్యాలను వారిలో కలుగజేయాలి.

చిత్తశుద్ధి, దృఢ సంకల్పం, లోతైన అవగాహన, మానవీయకోణం గల రాజకీయ నాయకత్వాల చర్యలు ఎప్పుడూ అభివృద్ధిపథంవైపే అన్న నిజాన్ని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగం రుజువు చేసింది. నాల్గవ పారిశ్రామిక విప్లవం (డిజిటల్ రెవల్యూషన్) తొలిదశ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో సృష్టిస్తున్న మార్పులను, సవాళ్ళను సమర్థవంతగా ఎదుర్కొని, లభించే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. డిజిటల్ విప్లవం పరిమాణం, స్థాయి పరంగా అత్యంత వేగంగా విస్తరిస్తున్నది. దీంతో వివిధ రంగాల్లో పెనుమార్పులు ఆయా రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను తీవ్రస్థాయిలో ప్రభావితం చేస్తున్నాయి. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్, నానో టెక్నాలజీ, బయో టెక్నాలజీ, త్రీడీ ప్రింటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ చోదకశక్తులుగా నూతన కల్పనలు, వివిధ పారిశ్రామిక వ్యవస్థల్లో, ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో ఊహించని పరివర్తనకు దారితీయనున్నాయి. అత్యంత ప్రాముఖ్యం గల ఈ సాంకేతిక మార్పుల కారణంగా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మార్పులను దృష్టిలో ఉంచు కొని తెలంగాణ ప్రభుత్వం తగిన విధాన రూపకల్పనలు చేసి, వాటిని పటిష్ఠంగా అమలు పరిచేందుకు కృషి చేస్తున్నది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ 2014లో దక్షతతో కూడిన పాలనతో పాటు సుస్థిర ఆర్థికప్రగతి, సమ్మిళిత సామాజిక అభివృద్ధిని దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకున్నది. తన ప్రస్థానాన్ని ప్రారంభించిన మూడేం డ్లలోనే గణనీయమైన ప్రగతి సాధించింది. 2014-2015 ఆర్థిక సంవత్సరంలో ఐటీ - బీపీఎం రంగాల ఎగుమతుల విలువ 66,276 కోట్లు కాగా, 2016-17 ఆర్థిక సంవత్సరానికి 14శాతం వార్షిక వృద్ధితో ఎగుమతుల విలువ 85,470 కోట్లకు చేరుకున్నది. ఇది జాతీయ సగటు వృద్ధి రేటు కంటే నాలుగు శాతం అధికం.

ఆవిష్కరణలు, సమన్వయం, సౌజన్యత ద్వారా, సమాచార సాంకేతిక సాధనలను(ఐటీ సొల్యూషన్స్) అభివృద్ధిపరిచి, తద్వారా రాష్ట్ర ప్రజల గుణాత్మకమైన జీవనాన్ని వృద్ధి పరుచాలని నిర్ణయించింది. 2020 నాటికి కొన్ని లక్ష్యాలను ఐటీ మం త్రిత్వ శాఖ నిర్దేశించుకున్నది. 1) 2020 నాటికి ఐటీ ఎగుమతులను 1.2 లక్షల కోట్లకు పెంచడం. 16శాతం వార్షిక వృద్ధిరేటును సాధించడం. 2) 2020 నాటికి ఐటీ రంగంలో ప్రత్య క్షంగా నాలుగు లక్షల అదనపు ఉద్యోగాలను, పరోక్షంగా 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పించడం. 3) రెండు ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీకేం ద్రాలను ప్రారంభించడం. ఈదీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఐటీ మంత్రిత్వ శాఖ చేపడుతున్న చొరవ ఇతర రాష్ట్రాలకు అనుసరణీయంగా మారింది. నూతన ఆవిష్కరణలను, పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించేందుకు నెలకొల్పిన టీ -హబ్ దేశంలోనే అతి పెద్ద టెక్నాలజీ ఇంక్యుబేటర్. ప్రస్తుతం 250 అంకుర పరిశ్రమల ద్వారా 1000 మంది యువ పారిశ్రామికవేత్తలు లబ్ధి పొందుతున్నారు. ఉద్యోగార్హత సూచిని వృద్ధి పరిచేందుకు ప్రారంభించబడిన ద్వారా 2018 ఫిబ్రవరి నాటికి 1.2 లక్షల మంది విద్యార్థులు నైపుణ్య శిక్షణ పొందారు.

దాదాపు మూడు వేల వరకు అధ్యాపకులు నైపుణ్యాల ను మెరుగుపరుచుకున్నారు. గ్రామీణ ప్రాంతాలకు డిజిటల్ సేవలను అందించేం దుకు ఉద్దేశించబడిన రాష్ట్రంలోని మొత్తం 3.5 కోట్ల రాష్ట్ర ప్రజలకు డిజిటల్ సేవలను అందించనున్నారు. 2020 నాటికి ప్రారంభం కానున్న ఇమేజ్ టవర్ ద్వారా దాదాపు 30వేల మంది ఉద్యోగ అవకాశాలను పొందనున్నారు. రాష్ట్ర ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (మీ-సేవా, ఈ-సేవా) వ్యవస్థ 600 రకాల ప్రభుత్వ సేవలను పారదర్శకత తో ప్రజలకు చేర్చడంలో దేశంలోనే అగ్రగామిగా ఉన్నది.

మన దేశంలో ఉద్యోగ అవకాశాల విషయమై ఎఫ్ఐసీసీఐ, నాస్కామ్ సమాఖ్యలు ఎర్నస్ట్ అండ్ యంగ్ (ఈవై) సౌజన్యంతో ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం రంగంలో రానున్న ఐదేండ్ల అనంతరం ప్రస్తుత ఉద్యోగుల్లో 10-20శాతంమంది ఉద్యోగులు ఇప్పుడు లేనట్టి కొత్త రకం ఉద్యోగాలను చేపట్టవలసి ఉన్నది. 60-65 శాతం మంది ఉద్యోగులను నైపుణ్యాల్లో పెనుమార్పులకు లోనైన ఉద్యోగాల్లో నియమించవలసి ఉన్నది. 20-35 శాతంమంది ప్రస్తుత ఉద్యోగుల ఉనికి ప్రశ్నార్థకంగా మారనున్నది. ప్రపంచీకరణ, జనాభా వయసు రీత్యా సంభవించే పరిణామాలు, వేగవంతంగా మారిన సాంకేతికత వల్ల పరిశ్రమలు మారి ఈ పరిస్థితి ఏర్పడుతున్నదని నివేదిక పేర్కొన్నది. పై సవాళ్ళను అధిగమించడానికి ఈ నివేదిక కొన్ని పరిష్కారాలను సూచించింది. 1) పరిశ్రమలు కొత్త అధునాతన సాంకేతికతను స్వీకరించు కునేందుకు ఒక విజన్ రూపొందించుకోవాలి. 2)సాంకేతికత మార్పుల కు అనుగుణంగా ఉద్యోగులకు కొత్త నైపుణ్యాన్ని నేర్పించాలి. 3)పారిశ్రామిక వ్యవస్థలు ప్రభుత్వాల మధ్య భాగస్వామ్యం నెలకొల్పాలి. 4)ఉద్యోగులు ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలు నేర్చుకుంటూనే ఉండాలి. 5) ఆన్‌లైన్ ఆర్థిక వ్యవస్థను అనుసరించాలి. వీటితో పాటు ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి. రాష్ట్రంలో పనిచేయగల జనాభాలో (15-59 సంవత్సరాలు) 34శాతం మంది నిరక్షరాస్యులు, ఏడు శాతం ప్రాథమికస్థాయి విద్యార్హత కలిగి ఉన్నారు. వీరు డిజిటల్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు డిజిటల్ లిటరసీ కల్పించాలి. జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ అంచనాల ప్రకారం రాష్ట్రంలో 2012 -22 కాలానికి 29.1 లక్షల నిపుణులైన కార్మికులు అవసరం కాగా 1.9 లక్షలు మాత్రమే ఉన్నారు. 11.5 లక్షల పాక్షిక నైపు ణ్యం గల కార్మికుల అవసరం ఉంటే 2.7లక్షలు మాత్రమే ఉన్నారు. అందుకని నైపుణ్యాభివృద్ధి కేంద్రాల స్థాయిని, పరిమాణాన్ని పెంచాలి.

బుద్ధుడు సందేశాలు



బంగారు పాత్ర నుంచి దాన జలం విడుస్తూ, ఈ జేత వనాన్ని బౌద్ధుల ఉపయోగం కొరకు సమర్పిస్తున్నాని ప్రకటించాడు. బుద్ధుడు కానుకను స్వీకరిస్తూ, దుష్టశక్తులు నశించుగాక, ధర్మరాజ్య స్థాపనకు ఇది తోడ్పడు గాక, కోసల రాజ్యానికి, సమస్త మానవ జాతికి, దానిమిచ్చిన వానికి కల్యాణమగు గాక అని ఆశీర్వదించాడు.

బుద్ధుడు వచ్చాడని విని రాజైన ప్రసేనజిత్తు రాజ లాంఛనాలతో జేతవన విహారానికి వెళ్ళి చేతులు జోడించి భగవానునికి అంజలి ఘటించాడు. మ పాద స్పర్శ వల్ల నా

పాదస్పర్శతో రాజ్యం పావనం

రాజ్యం పావనమయ్యింది. మీ రాక మాకు సౌభాగ్యదాయకం. విశ్వనాథుని సమక్షంలో అపాయాలూ, ఉపద్రవాలూ దరిచేరవు గదా! మీ పవిత్ర ముఖ సందర్శనానంతరం, మీ ఉపదేశామృతాన్ని ఆస్వాదించాలనుకొంటున్నాను. ప్రాపంచిక లాభాలు క్షణికమైనవి, నశించేవి. ఆధ్యాత్మిక లాభొ శాశ్వతమైనది. తరిగిపోనిది. ప్రపంచ వ్యవహారాలలో మునిగినవాడు రాజైనాసరే అనేక కష్టాలను ఎదుర్కొనక తప్పదు. ప్రపంచాన్ని వర్జించిన వారు సామాన్యుడైనా పవిత్రుడైతే మనశ్శాం తిని పొందుతాడు. అని విన్నవించాడు. రాజు హృదయాన్ని గ్రహించిన బుద్ధుడు అతనికిలా ఉపదేశించాడు.

తాము చేసిన దుష్కర్మ ఫలితంగా నీచ జన్మ ఎత్తినప్పటికీ ఒక పుణ్య పురుషుని చూచినప్పుడు వారి మదిలో అతనిపట్ల పూజ్య భావం ఏర్పడుతుంది. అటువంటప్పుడు పూర్వ జన్మలలో చేసుకొన్న పుణ్య ఫలితంగా రాజైనవాడు ఒక బుద్ధుని కలిసినప్పుడు శతాధికంగా పూజ్య భావాన్ని చూపడంలో ఆశ్చర్యం ఏముంటుంది? నేనిప్పుడు సంగ్రహంగా ధర్మాన్ని బోధిస్తాను. శ్రద్ధగా విను. మనం మంచి పనులు చేసినా చెడు పనులు చేసినా అవి నీడలా మనల్ని వెంటాడుతాయి. మనిషికి అత్యంత వాంఛనీయమైంది. ప్రేమించే హృదయం. నీకు ఒక్కడే కొడుకు ఉంటే వాడిని ఎంతగా ప్రేమిస్తావో అంతగా నీ ప్రజలందరిని ప్రేమగా చూడు. వారిని అణచివేయవద్దు. పీడించి నాశనం చేయవద్దు. నీ శరీరంలోని ప్రతి అవయవాన్ని నియంత్రణలో ఉంచు. అధర్మ వర్తనను వదిలివేయి. సూటిగా, నిజాయితీగా నడువు. ఇతరులను క్రింద పడవేసి త్రొక్కివేయడం ద్వారా గొప్పవాడినయ్యానని గర్వించకు. బాధలలో ఉన్నవారిని ఆదుకో, వారికి సుఖశాంతులను ఇవ్వడానికి స్నేహ హృదయంతో కృషి చేయి, నేను రాజును, తీవి, దర్పం చూపడం నా జన్మహక్కు అని భావించకు. నీచుట్టూ చేరే వంధి మాగధుల స్తోత్ర పాఠాలను విని మురిసిపోకు వాటిని నమ్మకు.

దిన ఫలాలు

బుధవారం -21-2-2018

మేషం: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగానే ఉంటుంది. చేపట్టిన పనులు సన్నిహితుల సహాయంతో పూర్తిచేస్తారు. ఆరోగ్యం పట్ల, వాహనాలు నడిపే విషయంలో నిర్లక్ష్యం తగదు.

వృషభం: కుటుంబసభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు, దీర్ఘకాలిక సమస్యల నుంచి బయటపడతారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం.

మిథునం: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగానే ఉంటుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. సోదరుల నుంచి కీలక సమాచారం.

కర్కాటకం: కీలక సమయంలో కుటుంబసభ్యుల నుంచి సహాయసహకారాలు అందుతాయి. ఆర్థికలావాదేవీలు లాభి స్తాయి. భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

సింహం: రుణ ఒత్తిడి నుంచి బయటపడతారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. దూరప్రాం తాల నుంచి అందిన ఓ సమాచారం కుటుంబంలో సంతోషం.

కన్య: వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

తుల: ఆర్థికలావాదేవీలు ఆశాజనకంగా ఉంటాయి. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. దూరప్రాంతాల నుంచి అందిన ఓ వార్త సంతోషానికి కారణమవుతుంది.

వృశ్చికం: కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. దూరప్రయాణాలు లాభిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

ధనస్సు: విందువినోదాలలో పాల్గొంటారు. ఉద్యోగులకు ప్రోత్సాహం లభిస్తుంది. విలువైన వస్తువులు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. సన్నిహితుల నుంచి విలువైన సమాచారం.

మకరం: రుణవిముక్తి లభిస్తుంది. ఉద్యోగులకు ఎదురుచూస్తోన్న పదోన్నతలు లభించే అవకాశం ఉంది. శుభవార్తలు వింటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

కుంభం: నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు. ప్రయాణాలలో కొత్త మిత్రులు పరిచయమవుతారు. బంధువులతో కలిసి సంతోషంగా గడుపుతారు. ఆకస్మిక ధనలాభం ఉంది.

మీనం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు. వాహన సౌఖ్యం ఉంది. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దొరకడంతో ఊరట.

అందం

కొన్నిసార్లు తీపి తినాలనిపి స్తుంది. అలాంటప్పుడు కొద్దిగా చక్కెరో, స్వీట్లో నోట్లో వేసుకుంటారు. కానీ వీటివల్ల ఎటువంటి పోషకాలూ అందవు సరికదా! ఆరోగ్యానికీ మం చిది కాదు. అందుకే దీనికి బదులుగా ఏం తీసుకోవచ్చంటే...

చిలగడదుంప: ఇందులో పీచూ, పొటాషియం ఎక్కువ మొత్తం లో ఉంటాయి. పిండిపదార్థాలు కూడా ఎక్కువగా ఉంటాయి. పైగా ఇది రుచికి తియ్యగా ఉంటుంది. కాబట్టి ఉడికించుకుని నేరుగా తీసుకోవచ్చు లేదా నిమ్మ రసం, పచ్చిమిర్చి, సాస్‌లతో కలిపి చాట్‌లా కూడా చేసుకుని తినవచ్చు.

ఖర్జూరాలు: తీపి తినాలని అనిపించినప్పుడు వెంటనే ఓ రెండు ఖర్జూరాలు నోట్లో వేసుకోండి. దాంతో మీ కోరికా నెరవేరుతుంది. దీన్నుంచి పుష్కలంగా ఐరన్ అందుతుంది.



చక్కెర తినాలనిపిస్తోందా!

పండ్లు: విరివిగా దొరికే అరటి, యాపిల్, జామ పండ్లను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోండి. తీపి తినాలనుకున్నప్పుడో వీటిని తింటే మేలు. చక్కెర పదార్థాలకు ప్రత్యామ్నాయంగా వీటిని తీసుకోవచ్చు. వీటిల్లో సహజంగా లభించే విటమిన్లూ, పోషకాలు ఆరోగ్యానికి మంచిది.

బియ్యప్పిండి పూత వేద్దామా!

ముఖాన్ని ప్రతిరోజూ నీటితో కడుక్కుంటాం. సబ్బు లేదా ఫేస్‌వాష్‌తో శుభ్రం చేస్తాం. అయినా చర్మరంధ్రాల్లో పేరుకుపోయిన మురికి ఓ పట్టాన పోదు. మరి వాటన్నింటిని తీసేయాలంటే అసలైన మార్గం స్క్రబ్. దీనివల్ల ముఖంపై పేరుకున్న మురికితోపాటు మృతకణాలూ పోతాయి. చర్మం కూడా నునుపుగా మారుతుంది.

కొబ్బరిపాలూ, బాదంతో... రెండు చెంచాల ముల్తా నీమట్టిలో చెంచా ఓట్స్, టేబుల్‌స్పూను కొబ్బరిపాలు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి ఇరవై నిమిషాల తరువాత చల్లటి నీటితో కడిగేస్తే సరి. ముఖం మృదువుగా, కాంతిమంతంగా మారుతుంది.

చరిత్రలో ఫిబ్రవరి 21

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

1907 : ప్రముఖ తమిళ సినిమా మరియు రంగస్థల నటుడు ఎం.ఆర్.రాధా జననం.

1909 : ప్రముఖ సైన్సు రచయిత, శాస్త్రవేత్త, భౌతిక శాస్త్ర విజ్ఞాన ప్రచార యోధాగ్రణి వసంతరావు వెంకటరావు జననం.

1941 : కెనడాకు చెందిన వైద్యుడు, వైద్య శాస్త్రవేత్త, ఇన్సులిన్ సహ ఆవిష్కర్త మరియు నోబెల్ బహుమతి గ్రహీత ఫ్రెడరిక్ బాంటింగ్ మరణం.

1945 : భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు సుధీర్ నాయక్ జననం.

1951 : బహుముఖ ప్రజ్ఞాశాలి, హేతువాది, జంతు శాస్త్ర నిపుణుడు డా.దేవరాజు మహారాజు జననం.

1965 : వెస్టిండీస్‌కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు కీత్ ఆథర్టన్ జననం.

1971 : ప్రసిద్ధ రంగస్థల నటుడు స్థానం నరసింహారావు మరణం (జ.1902).

2013 : హైదరాబాద్ లోని దిల్ శుఖ్ నగర్ ప్రాంతంలో సాయంత్రం 7:00 కు వరుస పేలుళ్ళు. 12గురు మృతి.

1894 : ప్రసిద్ధ శాస్త్రవేత్త శాంతిస్వరూప్ భట్నాగర్ జననం (మ.1955). శాంతి స్వరూప్ భట్నాగర్ (ఫిబ్రవరి 21, 1894 జనవరి 1, 1955) ప్రసిద్ధిగాంచిన భారతీయ శాస్త్రవేత్త. భట్నాగర్‌ను భారత పరిశోధన శాలల పితామహుడిగా అభివర్ణి స్తారు. బ్రిటీష్ ఇండియాలోని షాపూర్ (ఇప్పుడు పాకిస్థాన్‌లో ఉంది)లో జన్మిం చాడు. చిన్నప్పటి నుంచి బొమ్మలు, యంత్ర పరికరాలు చేయటంలో ఆసక్తి కనబరిచేవాడు. వీరి పరిశో ధనలు ఎక్కువగా పారిశ్రామిక రసాయనాలపై జరిగింది. ఆయన శాస్త్రీయ పరిశోధనకు 1941లో బ్రిటన్ ప్రభుత్వం సర్ బిరుదును ప్రదానం చేసింది. భారత స్వాతంత్ర్యం తరు వాత కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ సంస్థకు తొలి డైరెక్టర్ జనరల్ పదవి అలంకరించాడు. మన దేశంలో మొత్తం 12 పరిశోధన శాలలను ఈయన స్థాపిం చాడు. ఈతని జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారం స్థాపించింది. శాంతిస్వరూప్ భట్నాగర్ గురించి తెలియనివారుండరు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ వారు ఏటేటా ఇచ్చే శాంతిస్వరూప్ భట్నాగర్ బహుమతి ఈయన గౌరవార్థం ఏర్పరచినదే. భారత దేశం నిండుగా గర్వించదగ్గ శాస్త్రజ్ఞుడు భట్నాగర్. ఇప్పటి పాకిస్తాన్లో ఉన్న షాపూర్లో 1894 ఫిబ్రవరి 21న భట్నాగర్ జన్మించాడు. చిన్నతనంలోనే తండ్రి చనిపోవటంతో తన తాతగారింట పెరిగాడు. వాళ్ళ తాత ఓ పెద్ద ఇంజనీరు.



శ్రీవేంకటేశ్వర వైభవము

నానాదేశాగత నానా భాషా భాషణ తత్పరులగు యాత్రిక భక్తజన సమూహములు, భగవదుత్సవ సంనివేశసందర్శ నము చేత నమందానంద మందాకినీ వీచికల నీదులాడచుండ, నాదస్వరవాద్య వాదనకళారంగములయందు ప్రఖ్యాతిగాంచి సువర్ణ బిరుదభూషితులైన గాన వాదననిపుణులు శ్రీ స్వామివారి ఉత్సవ సంని వేశమును తిలకించి మహోత్సాహముతో తమ గాన వాదన వైశద్య వైచిత్ర్య మాధుర్య నైపుణ్యములచేత ప్రేక్షకులను, శ్రోతలను మైమర పించి ఆనందపారవశ్యమునొందచేయుచూ తామును ఆనందపారవశ్యము నొందుచుండ,

అంతరం దేవాలయాధి కారులు, వారి అనుచరులు, పరివారములు, రాజకీయ భటవర్గములు శ్రీ స్వామిసందర్శనపరాయణులగు భక్తభాగవత సందోహ ముల సంమర్ద కోలాహలములను నివారించుచుండ, శ్రీ వైకుంఠమున అశ్రుతములగు నీమహోత్సవ విశేషములను తిలకించి ఆనందపరవశులై కామ్యమీ కలియుగ శ్రీ వైకుంఠమే (తిరుమల) యని దృప్త ప్రపన్న జనసమూహములు పరస్పరాలాపములు చేయుచుండ, శ్రీవారి వెనుక భాగమున నైదిక సార్వభౌములై చతుర్వేద పారాయణ ప్రవీణులైన భాగవతోత్తవులు చిత్త హర ములగు వేద పఠన ధ్వానములచేత శ్రోతల కర్ణపుటముల నమృతమును చిలుకుచుండ, లయబ్రహ్మలగు నామభజన పరులు నామసంకీర్తనముచేయుచూ పులకితగాత్రులై తన్మయులై వర్తుల పంక్తులతీరి మృదంగాది వాద్య నినాదముల ఫక్కితో మేళవించి నృత్యముల నతిరమణీయముగా చేయుచుండ, మహాజన సందోహముల మధ్యభాగమునందు వజ్రకవచాది మనోహరా లంకారభూషితులై, విచిత్ర పుష్పమాలాద్యలంకృతులైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారు నానావిధ రత్నాభరణ, సువర్ణాభరణ, విచిత్ర పుష్పమాలాద్యలంకార శోభి తులైన ర పట్టమహిషులగు శ్రీభూదేవులతో సువర్ణమయ వాహనారూఢులై మహారాజ మర్యాదలతో తిరువీధులలో వేంచేయుచుందురు.

ఈ ఉత్సవవైభవములు అతిమనోహరములై అత్యానంద ప్రదములై శ్రీస్వామివారికి కూడా శ్రీ వైకుంఠమునందు విరక్తిని, ఈ కలియుగ వైకుంఠమునందు

స్వామికి చెందిన ప్రతీది వైభవమే



(తిరుమలయందు) అనురక్తిని సంపాదించుచున్నవి - అని తలంచవలసియున్నది.

ఇటుల ఉత్సవములేకాక శ్రీ స్వామివారికి సంబంధించిన అన్ని విషయములు అతివైభవమును సంపాదించుకొనియున్నవి.

శ్రీస్వామివైభవ సంతుష్టహృదయులగు దేవాలయాధికారుల అభి ప్రాయముమీద, శ్రీ స్వామివారికి ప్రతినిత్యము జరుగు కైంకర్యములను, శ్రీవారికి సంవత్సరములో జరుగు ఉత్సవ విశేషములను, శ్రీవారికి సంబంధించియున్న పుణ్యతీర్థముల మహత్వమును, శ్రీ స్వామివారల ఉత్స వాది సమయములను, శ్రీవారి సేవాసమయములను, ఫలదాయకములగు శ్రీవారి ఆర్జితములను, భక్త భాగవత జన ములు తెలుసుకొనుటకై చిన్నపొత్తమును రచించబూనితిని.

కాని శ్రీవారి దేవస్థాన సర్వవిషయ పరిపాలనాధికారులగు శ్రీ పి.యస్. రాజగోపాలరాజు మహాశయులు త్వరలో పూర్తిచేయమని చెప్పినను ఈ గ్రంథరచనము శాస్త్రముకంటే ఆచారముమీద నధికముగా నాధారపడియుండుటచేత, కాలము నతిక్రమించినది. దైవబలముచే యథాశక్తి వైష్ణవమగు నీ చిన్న పొత్తమును షడంశములతో రచించి అఖిలభువనైక నియన్తయై దయాసముద్రుడగు శ్రీ శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి సమర్పించడమైనది.

శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానము ఆంధ్రదేశములో నిదైనను సంనిహితమగు ద్రావిడదేశ సంబంధము నలన చాంద్రమాన సౌరమాన భేదములచే శ్రీవారికి ఉత్సవములు ప్రారంభమైనవి. చాంద్రమాన సౌర మాన భేదసిద్ధములగు నా ఉత్సవముల క్రమము అప్పుడప్పుడు మారుచుండును. పాఠకులు గమనించుదురుగాక. - శ్రీ స్వామివారి దేవాలయ పరిపాలక సభాధ్యక్షులగు శ్రీ అన్నారావు మహాశయులు, శ్రీస్వామివారి దేవాలయ సర్వవిషయ పరిపాలనాధి కారులగు శ్రీ పి.యస్. రాజగోపాలరాజు మహాశయులు, (ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు) వారల యొక్క శ్రద్ధాభక్తిశక్త్యతిశయములచే హిందూమత విజయపతాకమై విలసిల్లునీ దేవాలయము దినదినాభివృద్ధిని కాంచి ప్రపంచములోని దేవాలయ సంస్థలలో అద్వితీయమగు దేవాలయముగా ప్రకాశించుచున్నది. శ్రీ స్వామివారి ఆలయము కూడా శ్రీస్వామివారివలె నిస్సమాభ్యధి కమైన దేవాలయముగా పేరుకాంచినది. శ్రీ వేంకటాద్రినివాస రసికుడగు శ్రీస్వామివారు అర్చావతారమున తమ యోగక్షేమములను విచారించుచున్న వీరలకు, వీరల కుటుంబములకు యోగక్షేమములను విచారించుటయేకాక, ఆయురారోగ్య సౌభాగ్య ములను ప్రసాదించుదురుగాక.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
బుధవారం 21-2-2018

22న మాధవ విద్యావిహార పాఠశాల 40వ వార్షికోత్సవం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
స్థానిక మాధవ విద్యావిహార ప్రాథమికోన్నత పాఠశాల 40వ వార్షికోత్సవం ఈ నెల 22వ తేదీన నిర్వహించనున్నామని పాఠశాల ప్రధానాచార్య ఎస్. నూకల అప్పలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి యోగా సెంటర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు, సమరసతా వేదిక జిల్లా కార్యదర్శి బొట్టా చిన్నియాదవ్, విశ్రాంత ఉపాధ్యాయులు కట్టుమూరి నూకరాజు హాజరుకానున్నారన్నారు.

సీఎం దృష్టికి వంతెన సమస్య


తగరంపూడి శారదానదిలో పెనం నడుపుతున్న ఎమ్మెల్యే

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
తగరంపూడి గ్రామరైతుల వంతెన సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలోని తగరంపూడి గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న శారదానది ఏటి సమస్యను ఆయన సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన 200 మంది రైతులు రోజు పొలాలకు వెళ్లేందుకు, పంట ఫలాలను తెచ్చుకునేందుకు శారదానది ప్రవాహాన్ని బెల్లం పెనం సహాయంతో దాటుతున్నారన్నారు. సుమారు 300 ఎకరాల భూమి శారదానది అవతల సాగులో ఉందని కొంతమంది స్థానికులు కూడా శారదానది అవతల ఒడ్డున నివసిస్తున్నారని రవాణా సదుపాయం లేక స్థానిక రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించామన్నారు. ఈ సమస్యను త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆర్ఈసీఎస్ చైర్మన్‌తో మాట్లాడి మార్చి నెలాఖరునాటికి శారదానది తీరంలో రెండు హైమాస్ట్ లైట్లను, వంతెన అవతల పొలాల్లో కూడా విద్యుత్‌స్తంభాలను ఏర్పాటు చేసి లైట్లను వెలిగించడం జరుగుతుంద న్నారు. ముందుగా తగరంపూడి గ్రామంలోని బీసీ కాలనీని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. అలాగే గ్రామంలో 90 నిరుపేద కుటుంబాలకు జీవో 88 ప్రకారం ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని ఆర్డీవో సూర్యకళను ఆదేశించారు.
అనంతరం తగరంపూడి గ్రామంలో దళితతేజం తెలుగుదేశం కార్యక్రమం నిర్వ హించి దళితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఎస్సీకాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లెల గంగాభవాని, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటరమణ, ఈవోఆర్డీ అప్పలరాజు, హౌసింగ్ డీఈ ధనుంజయ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంతులూరి రాజాబాబు, సర్పంచ్ ముమ్మిన రాములమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఎ.అప్పలరాజు, టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, పల్లెల నాగేశ్వరరావు, పచ్చికూర రాము, గంగుపాం మహేశ్వరరావు, సుంకర చంటి, రాపేటి రాము, కర్రి దేముళ్లు, రేఖా రమణమూర్తి, నంబారు శ్రీను, దొడ్డి సూరిబాబు, కుండల అప్పల నాయుడు పాల్గొన్నారు.

అగ్రి బాధితులకు మాజీ మంత్రి దాడి మద్దతు


మాట్లాడుతున్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావు

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:
బడా బాబులు బ్యాంకుల్లో కోట్లాదిరూపాయల డబ్బును ఎగ్గొడుతున్నప్పటికీ ఈ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. మంగళవారం ఉదయం అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లు చేస్తున్న రెండో రోజు దీక్షలకు ఆయన మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ డిపాజిట్ చేసినవారంతా కష్టపడి కూలీనాలీ చేసుకొని కూడబెట్టుకున్న సొమ్మును దాచుకున్నారని అటువంటి వారిని సొమ్ము దోచుకోవడం దారుణమన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి వారందరికీ అందజేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తక్షణమే బాధితులకు డిపాజిట్ సొమ్ములను పంపిణీ చేయాలని ఆయన తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితులు చేస్తున్న పోరాటాలకు గతంలో కూడా తాను మద్దతు తెలియజేశానని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రతినిధి వేలం నూకరాజు, సీపీఐ పట్టణ కార్యదర్శి వై.ఎస్.భద్రం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నిమ్మకాయల నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామచంద్రమ్మ అమ్మవారి జాతర


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

పరవాడ, న్యూస్‌లీడర్:
కోర్కెలు తీర్చే కల్పవల్లి, గ్రామ ఇలవేల్పు వాడచీపురుపల్లి గ్రామ దేవత శ్రీరామచంద్రమ్మ అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. వేకువజామున భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ముందుగా పెందుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి దంపతులు, ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు దంపతులు దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పురవీధుల్లో ఘటాలను ఊరేగించి అనంతరం అనుపోత్సవం జరిపారు. జాతర సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బాణా సంచా పోటీలు నిర్వహించారు. జాతరను పురస్కరించుకొని రాష్ట్ర కరాటే, క్రికెట్, వాలీబాల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు స్థానిక ఎమ్మెల్యే బండారు చేతులమీదుగా బహుమతులు అందించారు.
పరవాడలో... మండల కేంద్రం పరవాడ గ్రామంలో వేంచేసి ఉన్న పరదేశమ్మ అమ్మవారి పండగను మంగళవారం ఘనంగా జరిపారు. ముందుగా పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు అప్పలరాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి ముడుపులు చెల్లించుకున్నారు. ఆలయ సమీపంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. అమ్మవారి ఘటాలను గ్రామ పురవీధులలో ఊరేగించి, కోలాటాలు, సాము గారడీలు అనుపోత్సవం నిర్వహించారు.

బార్క్ వాహనాలను అడ్డుకున్న రైతులు



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్:
మండల కేంద్రంలో మడుతురు మంగళవారం రైతులు ఆందోళనకు దిగారు పెండింగ్ సమస్యలు పరిష్కరించే వరకూ రోడ్డు వినియోగం అడ్డుకుంటామన్నారు బార్క్ నిర్వాసితుల తెలిపారు మాడుతురు కు చెందిన బార్క్ వాహనాలు అడ్డగించి ఆందోళన దిగారు రెండేళ్లగా తమ నిర్మాణములో ఉన్న రోడ్డును భారీ వాహనాలు తో అద్వాన్నంగా మార్చారని అన్నారు 40 మంది రైతులు కు ఇవ్వలసిన పరిహారం చెల్లించ లేదని భారీ వాహనాల వల్ల రోడ్డును అనుకొని ఉన్న పంట పొలాల్లో సాగుకు పనికి రాకుండా చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్వాల నాయుడు ఎంపీటీసీ సభ్యులు సంజీవ అప్పలరాజు నారాయణ రావు పాల్గొన్నారు

విల్లూరి శ్రీనుకు మాతృవియోగం


విల్లూరి వరహాలమ్మ

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాస జ్యూయలర్స్ అధినేత విల్లూరి శ్రీనివాసరావు తల్లి విల్లూరి వరహాలమ్మ (76) సోమవారం రాత్రి కన్నుమూశారు. వరహాలమ్మకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు. ఈ మేరకు వరహాలమ్మ అంత్యక్రియలను మంగళవారం ఉదయం నిర్వహించారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, విశాఖజిల్లా గౌరీ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్ధ శివాజీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, కొణతాల రాజేంద్ర తదితరులు వరహాలమ్మ మృతిపట్ల సంతాపం తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితుల డిపాజిట్ సొమ్ము తక్షణమే చెల్లించాలి

వైసీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు


అగ్రిగోల్డ్ బాధితులకు మద్దతుగా వైసీపీ, కాంగ్రెస్, జనసేన పార్టీల నాయకులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
అగ్రిగోల్డ్ బాధితుల డిపాజిట్ సొమ్ము తక్షణమే చెల్లించాలని వైసీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు డిమాండ్ చేశారు. స్థానిక నెహ్రూచౌక్ జంక్షన్‌లో అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లు చేస్తున్న రెండో రోజు దీక్షలకు వైసీపీ నుంచి జానీ, కాంగ్రెస్ నుంచి కోరుబిల్లి పరి, జనసేన నుంచి శ్రీరామదాసు గోవిందరావు తదితరులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజలకు చెల్లించాల్సిన డబ్బును తక్షణమే చెల్లించాలన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున నిరంతరాయంగా పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 19.52 లక్షల మంది ఎనిమిది రాష్ట్రాల్లో 32 లక్షల మంది బాధితులకు ఆత్మవిశ్వాసాన్ని కల్పించి ఆత్మహత్యలు, అసహజ మరణాలను జరగకుండా నివారించాగలిగారన్నారు. వచ్చే బడ్జెట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవ తీసుకొని బాధితులకు తక్షణమే డిపాజిట్ సొమ్మును ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని జానకిరామరాజు అన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రతినిధి శ్రీరామదాసు గోవిందరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల డిపాజిట్ సొమ్మును చెల్లించే వరకు వారికి అండగా తామంతా ఉంటామని ఆయన అన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోరుబిల్లి పరి మాట్లాడుతూ కష్టపడి దాచుకున్న సొమ్మును తక్షణమే ప్రభుత్వం అగ్రిగోల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొని అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వైఎస్ భద్రం, మళ్ల మాధవరావు, కోరుబిల్లి శంకరరావు, వైసీపీ నాయకులు సూరిశెట్టి రమణఅప్పారావు, గైపూరి రాజు, కుండల రామకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నిమ్మకాయల నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి తీర్థం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండల కేంద్రం బుచ్చెయ్యపేటలోని అభయాంజనేయ స్వామి తీర్థం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామానికి ఇదే ముఖ్యమైన పండుగ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు, పట్టణ ప్రాంతాలలో స్థిరపడిన గ్రామస్తులు తరలివచ్చారు. బంధుమిత్రుల రాకతో గ్రామం సందడిగా మారింది. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి పూజలు జరిపారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో విద్యార్థులకు క్విజ్ పోటీలు, మహిళలకు ముగ్గులు, యువకులకు వాలీబాల్, కబడ్డీ, షటిల్ పోటీలు, ప్రత్యేకంగా గుర్రపు పందాలు నిర్వహించారు. గుర్రపు పందాలు తిలకించడానికి పరిసర గ్రామాలనుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. విజేతలకు ఎమ్మెల్యే రాజు, మండల నాయకుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామమంతా విద్యుద్దీపాలంకరణ, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

అనకాపల్లిలో స్వచ్ఛభారత్ ప్రత్యేక బృందం పర్యటన


గాంధీనగరం జీవీఎంసీ హైస్కూల్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్వచ్ఛ భారత కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ టీం న్యూ ఢిల్లీ నుంచి ఏఎస్ఎస్ఏ, ఈఎస్ఎస్ఓపీ అధికారి విశ్వేశ్వరరావు బృందం మంగళవారం అనకాపల్లిలో పర్యటించింది. దీనిలో భాగంగా పట్టణంలోని గాంధీనగరం జీవీఎంసీ హైస్కూల్‌లో పర్యటించారు. పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో నోటీసు బోర్డులు తనిఖీ చేశారు. అయితే నోటీసు బోర్డు సక్రమంగాలేదని గుర్తించారు. అనంతరం దార్లుతో పాఠశాల విద్యార్థుల ఫొటోలు అతికించి బోర్డును తయారు చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-1 కమిషనర్ నల్లనయ్య, అనకాపల్లి జోనల్ కమిషనర్ షేక్ సుభానీ, ఎస్ఈ శివప్రసాద్‌రాజు, ఈఈ ఉదయ్‌కుమార్, ఏసీపీ అమ్మాజీరావు, ఏఈలు రాజశేఖర్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు. అలాగే జీవీఎంసీ విలీన గ్రామాల్లోనూ ఈ బృందం పర్యటించింది.

అమ్మవారి సారె ఊరేగింపు



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 67 వార్డు బుచ్చిరాజుపాలెం మెయిన్‌రోడ్‌లో గల గ్రామ దేవత అమ్మలుగన్న అమ్మ పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నగర కార్యదర్శి బొమ్మిడి రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి సారెను పురవీధుల్లో ఊరేగించారు. ముఖ్యంగా ఏపీఎస్ ఈసీబీ కాలనీ, బాజీజంక్షన్, బుచ్చిరాజుపాలెం తదితర ప్రాంతాల మీదుగా ఈ సారె ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ఎన్నో ఏళ్లుగా ఇలవేల్పుగా ఉన్న శ్రీ పైడిమాంబ దేవత కోరిన కోరికలు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి అని నగరకార్యదర్శి అన్నారు. ప్రతి ఏటా జరుగు సాంప్రదాయ బద్ధంగా జరిగే అమ్మవారి అమ్మవారి పండుగ మహోత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 67 వార్డు బీజెపి అధ్యక్షుడు పలిరెడ్డి శ్రీనివాస్, దొడ్డి సతీష్, చంద్రరావు మరియు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

సాధువు అంత్యక్రియలకు ఆర్థిక సాయం



గోపాలపట్నం, న్యూస్‌లీడర్:
66వ వార్డు కొత్తపాలెం దరి చంద్రనగర్‌లో నివసిస్తున్న సాదువు అకాల మృతిచెందడంతో శోకసముద్రంలో ఉన్నవారికి వైసీపీ అధ్యక్షుడు డీకే ఫౌండేషన్ దొడ్డి కిరణ్ ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదువు అంత్యక్రియల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. 66వ వార్డులో ఎంరికి ఏ ఆపదైనా వస్తే నన్ను కలవడం వారికి తనకు తోచిన సహాయం తన తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు ఏసిన డీకే ఫౌండేషన్ ద్వారా అందజేస్తున్నామన్నారు. వైసీపీని బలోపేతం చేస్తూనే పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నానన్నారు. ఆపదలో ఉన్నవారికి ఏ సమయంలోనైనా ఆదుకున్నందుకే గ్రామస్థులు సహకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డిసాయి, పిల్లా సూరిబాబు, బాధితులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి రిటైర్డ్ ఉద్యోగులకు హైయర్ పెన్షన్ అమలు చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఉద్యోగుల భవిష్యనిధి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అడ్వైజర్ బొడ్డేటి జగత్ మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ పెన్షనర్లకు ఇస్తున్న మినిమం పెన్షన్ 9వేల నుండి ఈపీఎస్ పన్నులు రూ .9000 ఈపీఎస్ 1995 పెన్షనర్లకు కూడా వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా 6నెలలకు ఒక్కసారి డీఎని ఈపీఎస్ 1995 ప్రసారాలకు వర్తింపు చేయాలని సిపిటిలో ఈపీఎస్ 1995 పెన్షనర్ల కుటుంబాలకు ఈఎస్ఐ నందు వైద్య సదుపాయం కల్పించాలని నిర్ణయించిన ఇ ప్పటివరకు కల్పించినందున వెంటనే ఈఎస్ఐ నందు వైద్య సౌకర్యములు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ ఉద్యోగుల భవిష్యనిధి కార్యాలయ సంస్థ అధికారికి వినతపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షులు ఏవీ రావు, రీజనల్ కార్యదర్శి ఎస్వీ స్వామి, రీజనల్ కోశాధికారి ఎం జగ్గారావు, కార్యదర్శి పి అప్పారావు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు వీవీకే రాయ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సిహెచ్ విష్ణు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

భీమిలిలో హోండా క్రికెట్ టోర్నమెంట్




భీమునిపట్నం, న్యూస్‌లీడర్:
స్థానిక మున్సిపల్ గ్రౌండ్‌లో హోండా డ్రీమ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉత్తరాధ హోండా ఉద్యోగులందరూ కలిసి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోండా సంస్థ అధినేతలు, ఆర్ఎస్ఎన్ సతీష్, ఎన్ రంగారావు మాట్లాడుతూ హోండా ఉద్యోగులందరిలో ఐక్యతా భావాన్ని పెంచేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. మొత్తం 77 మందితో 7 టీమ్‌లతో నిర్వహించారు. ఇందులో గెలిచిన విజేతలకు వివిధ కేటగిరీల వారీగా రన్నర్స్‌కి, విన్నర్స్‌కి, బెస్ట్ బౌలర్‌కీ, బెస్ట్ బ్యాట్స్‌మెన్ అని గెలిచిన ప్రతి ఒక్కరికి షీల్డులు బహూకరించారు. ఈ టోర్నమెంట్‌లో అధినేతలు మోహన్ మాధుర్, శ్రీనివాస్ వర్మ, గిరీష్, నర్సింహారావు, రంగా, సంస్థ ప్రతినిధులు వెంకటేష్, వీరేంద్ర పాటేల్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన


భూమి పూజ నిర్వహిస్తున్న నేతలు


గాజువాక : న్యూస్‌లీడర్
పారిశ్రామిక ప్రాంతం 46వ వార్డు ములగాడ గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు తెదెపా అధ్యక్షులు కోరాడ శ్రీనుతో పాటుగా జిల్లా తెదెపా ఆర్గనైజింగ్ సెక్రటరీ కె ప్రభావతి తదితరులు పాల్గొని 30 లక్షలరూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు గణబాబు పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ప్రతీ గ్రామానికి ప్రభుత్వ పథకాలతో పాటుగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించాలన్నదే ఆయన ఆలోచన అని తెలిపారు. ములగాడ గ్రామ ప్రజలు రోడ్డు లేక పడుతున్న కష్టాలను తీర్చాలనే లక్ష్యంతో నిదులు విడుదల చేయించారని తెలిపారు. రానున్న రోజుల్లో ములగాడ గ్రామానికే కాకుండా వార్డులో ఉన్న అన్ని ప్రాంతాలకు రోడ్లు, సిసి డ్రైన్లు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సెక్రటరీ, స్థానిక వార్డు తెదెపా నేతలు, అధికారులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే: ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
మద్యం తాగి వాహనం నడిపిన నడిపితే ఇక నుండి జైలుకేనని కంచరపాలెం ట్రాఫిక్ సీఐజీ శ్రీనివాస్ అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి నగర స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ డికెవీఆర్ మోహన్‌రావు జైలు శిక్ష విధించినట్టు ఏడీసీపీ మహేంద్రపాత్రుడు ఓ ప్రకటనలో తెలిపారన్నారు. ఇటీవల కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే న్యూకాలనీ చెందిన ఎస్ లక్ష్మణరావు, మాధవధారకు చెందిన పి సూర్యనారాయణ, బర్మా క్యాంపునకు చెందిన వి.మణి, కంచరపాలెంనకు చెందిన కే అప్పారావు మద్యం సేవించి వాహనం నడిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టులో నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి రూ. 8వందల చొప్పున జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు మద్యం తాగి వాహనం నడిపిన వారిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు విస్తృతం చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.

డైట్‌లో క్యాంపస్ ఇంటర్వ్యూలు


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ప్రతి కంపెనీకి ఎంబీఏ విద్యార్థులు అవసరమని డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు న్యూఆర్క్ డిజైన్ కన్సల్టెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంబీఏ ప్రాముఖ్యత, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు కంపెనీ హెడ్ అండ్ బిఐఎం ప్రదీప్ వివరించారు. ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి.బి. రామ్‌కుమార్ మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులకు మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్ఆర్ వంటి ఈ మూడు రంగాల్లో అనేక ఉద్యోగ అవకాశాలున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి కంపెనీకి ఈ మూడు విభాగాలు అత్యంత కీలకమైనవని చెప్పారు. ఈ నియామకాలలో ఎంబీఏకి సంబంధించి మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్ఆర్ సంబంధించిన విద్యార్థులకు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ రౌండ్ నిర్వహించారు. ఈ నియామకాల్లో సుమారు 85 మంది విద్యార్థులు పాల్గొనగా సుమారు 62 మంది అర్హత సాధించారు. ఈ ప్రాంగణ నియామకాల్లో ఎంబీఏ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.


ఘనంగా పైడిమాంబ అమ్మవారి పండుగ



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
స్థానిక జీవీఎంసీ 67 వార్డు బుచ్చిరాజుపాలెం మెయిన్ రోడ్‌లో గల గ్రామదేవత అమ్మలుగన్న అమ్మ పైడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో జరిగిన అమ్మవారి పండుగ మహోత్సవాలు వేకువ జాము నుండి అమ్మవారి దర్శనార్థం భక్తులు క్యూలైన్లో లైన్లు కట్టి అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి పండుగను పురస్కరించుకుని వేకువజాము నుంచి అమ్మవారికి విశేష అర్చనలు అభిషేకములు చేశారు. భక్తులు వారి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని విశేషంగా అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు ఏర్పాటు చేసి మంచినీరు మజ్జిగ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం నుండి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవాదాయశాఖ ఈవో బంగారు ప్రసాద్ తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, మాజీ శాసనసభ్యులు మళ్లా విజయప్రసాద్, 67వార్డు వైసీపీ అధ్యక్షుడు చుక్కా ప్రసాద్‌రెడ్డి, టీడీపీ నగర కార్యదర్శులు బొమ్మిడి రమణ, నరవ పైడిరాజు, తెలుగు యువత కార్యదర్శి యలమంచిలి ప్రసాద్, ఎల్లపు వెంకటేశ్వరావు, దొడ్డిసతీష్, స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

72 గ్రాముల బంగారం,
30 తులాల వెండి స్వాధీనం



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
పలు చోరీలకు పాల్పడుతున్న ఓ నిందితుడితో పాటు అతనికి సహకరిస్తున్న వ్యాపారిని కూడా కంచరపాలెం క్రైం సిఐ ఎన్ సాయి అరెస్టు చేసారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ వివరాలు తెలిపిన ప్రకారం రాంనగర్‌కు చెందిన మహమ్మద్ ముస్తఫా 2016లో జర్నలిస్టు కాలనీలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. నిందితుడి నుంచి 72 గ్రాముల బంగారం 30తులాల వెండి ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తుక్కు వ్యాపారం చేస్తున్న సీలాపు రమణి అనే మహిళపై కేసు నమోదు చేశామని నిందుతుడికి సహకరిస్తున్నందుకు అరెస్ట్ చేశామన్నారు. ఈ సమావేశంలో క్రైమ్ రవికుమార్, కానిస్టేబుళ్లు గండ్రెడ్డి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
బుధవారం 21-2-2018

అలరించిన సంగీత విభావరి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీ శారదా కళానికేతన్ ఆధ్వర్యంలో దాబాగార్డెన్స్ ప్రేమసమాజం ఆడిటోరియంలో ఘంటసాల సినీ సంగీత విభాగం అద్భుతం అలరించింది. గాయకులు పరశురాం, జి రాములు, రాజేంద్ర, రమణాచారి, లలితా ప్రభాకర్, రంగనాథ్, ఎం సావిత్రి ఆలపించిన పలు గీతాలు ఆహుతులను రంజింప చేశాయి. ఘంటసాల పేరుతో సంగీత కచేరీలు నిర్వహించి కళామ తల్లికి సేవలందిస్తున్న కళాకారులను ఈ సందర్భంగా అభినం దించారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. రాజారాణి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఎం. సూర్యనారాయణ శాస్త్రి, టి రాధారాణి, జి రాములు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రోత్సహించడంలో
సమత ముందంజ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సమత కళాశాల వార్షికోత్సవంలో భాగంగా ఆళ్వార్‌దాస్ మైదానంలో ఆళ్వార్‌దాస్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో భాగంగా కోస్తా జిల్లాల నుంచి సుమారుగా 30 జట్లు పాల్గొన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర విశ్వ విద్యాలయం వ్యాయామ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్ విజయమోహన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యురాలు డాక్టర్ ఎస్ విజయ రవీంద్ర, డైరెక్టర్ ప్రొఫెసర్ టీ మురలీకృష్ణ పాల్గొన్నారు. ప్రొఫెసర్ విజయమోహన్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించడంలో సమత కళాశాల మొదటిస్థానంలో ఉంటుందన్నారు. డాక్టర్ విజయ రవీంద్ర మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వలన విద్యార్థులు మానసికంగా, ధృఢంగా ఉంటారని వచ్చిన జట్లకు అభినందనలు తెలిపారు. మ్యాచ్‌లను ప్రారంభించారు. టోర్నమెంట్‌లో భాగంగా ప్రారంభోత్స మ్యాచ్ సమత బీబీఎ, ఏయూ ఫార్మసీ జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. చివరగా ఎయూ ఫార్మసీ జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి వెంకటేశ్వరరావు, కన్వీనర్ జి రమేష్, డాక్టర్ బి రాజేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఉద్యమాల్లోకి రావాలి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తిగా మహిళలు ఉద్యమాల్లోకి రావాలని శ్రామిక మహిళ సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం. కామేశ్వరి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ చిన్నారి పిలుపునిచ్చారు. నగరంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం, మహిళలకు ఓటు హక్కు, సమాన పనికి సమాన వేతనం వంటివి ఉద్యమాల ద్వారానే చట్టాలుగా అవతరించాయన్నారు. అయితే అవి సక్రమంగా అమలు కావడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించుకునేందుకు మహిళలను ఉద్యమాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.





స్వచ్ఛభారత్ 370వ రోజుకు సంబంధించిన బ్రోచర్‌ను సినీ యాక్టర్ సుమన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ప్రచారానికి, కార్యాచరణకు అదారి కిశోర్ కుమార్ చేస్తున్న కృషి అమోఘమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

-న్యూస్‌లీడర్; విశాఖపట్నం



పోలవరం,ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర నీటిపారుల ప్రాజెక్టులకు అవసరమైన మేరకు నిధులు కేటాయించాలని కోరుతూ ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును కలిసి సదరు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి కూడా పాల్గొన్నారు.

- న్యూస్‌లీడర్,విశాఖపట్నం

ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ వర్సిటీలకు అవసరమైన నిధులు కేటాయించకుండా, ప్రైవేట్ యూనివర్సిటీలను స్వాగతించేలా బిల్లును ప్రవేశపెట్టిన తరుణంలో ఏఐఎస్ఎఫ్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పేందుకు సిద్ధంగా ఉందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రంగన్న హెచ్చరించారు. సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వ విద్యా రంగాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. కార్పొరేట్ కళాశాలల వేధింపులకు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం ఎంలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అప్పన్నదొర, రామనాయుడు, రామనాయకి, ఎర్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో రాకోడు వీఆర్‌వో

విజయనగరం : గత కొంతకాలంగా అవినీతి అధికారులపై దాడులు చేస్తూ ఏసీబీ అధికారులు చమటలు పట్టిస్తున్నప్పటికీ అక్రమార్కుల తీరుమాత్రం మారడం లేదు. ఒకరితరువాత ఒకరు అవసరం లేనిదాని కోసం కక్కుర్తిపడి తమ పరువును తీసుకుంటూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. లేటెస్ట్‌గా విజయనగరం మండల పరిధిలోని రాకోడు విఆర్‌వో ఎస్.కె.సలీమా సోమవారం ఎసిబి వలకు చిక్కారు. రాకోడు గ్రామానికి చెందిన రైతు డి. శ్రీను తన పట్టాదారు పాసుపుస్తకం ఆన్‌లైన్ చేయించేందుకు ఆమెకు పలుమార్లు విన్నవించారు. అందుకోసం ఆమె రూ. 50వేలు లంచం డిమాండ్ చేశారు. చివరకు 20వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారు. దీంతో ఆందోళన చెందిన రైతు ఎసిబిని ఆశ్రయించారు. ఎసిబి అధికారుల సూచన మేరకు సోమవారం ఉదయం రూ. 20వేల రూపాయలు విఆర్‌ఓకు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో అందజేశారు. ఆ సందర్భంగా అక్కడే మాటువేసిన ఎసిబి డిఎస్‌పి షకీలాభాను ఆధ్వర్యంలో అధికారులు లంచంతీసుకుంటున్న విఆర్వోను వలపన్ని పట్టుకున్నారు. విఆర్‌వో లంచం తీసుకుంటున్నట్లు నిర్ధారించి ఆమెను రిమాండుకు తరలించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: బతుకు తెరువు కోసం హైదరాబాద్ వెళ్లి, అక్కడ కామాంధుల చేతిలో హత్యకు గురైన యువతి కుటుంబానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు బాసటగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే శ్రీకాకుళం జిల్లా రాజాంకి చెందిన బోణి జానకి అనే షెడ్యూల్ కులానికి చెందిన అమ్మాయి హైదరాబాద్లో డి-మార్ట్ కంపెనీలో పని చేస్తుంది. గత నెల 9న కొంతమంది యువకులు ప్రేమించలేదని ఆమెని హత్య చేసారు. ఈ విషయంపై వెలగపూడి రామకృష్ణ బాబు స్పందించి ఎవ్వరు లేని వారికి అండగా నిలిచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా లక్ష రూపాయల సహాయ నిధి మంజూరు చేయించారు. సదరు బాండును బాధిత కుటుంబానికి అందించారు.

క్రికెట్ టోర్నీ విజేత విజ్ఞాన్



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: జేఎన్‌టియుకే జోన్ ఎ ఇంటర్ కాలేజి క్రికెట్ పోటీల్లో విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ & టెక్నాలజీ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. విజ్ఞాన్ ఖాతాలో ఇది తొలి విజయం. జట్టు సాధించిన ఘనత పట్ల విజ్ఞాన్ చైర్మన్ లావు రత్తయ్య, సీఈఓ కె.పవన్ కృష్ణ, ప్రిన్సిపల్ సీహెచ్ .నరసింహం అభినందనలు వ్యక్తం చేశారు.

మొబిలిటీ ల్యాబ్ ఏర్పాటుపై సమావేశం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విశాఖ మహానగరంలో ప్రపంచ స్థాయి విద్యుత్ రవాణా వ్యవస్థకు శ్రీకారం చుట్టేందుకు గాను అర్బన్ మొబిలిటీ ల్యాబ్ ఏర్పాటు చేయడానికై రాంకీ మౌంటెయిన్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ విశాఖలో అమలు చేయబోయే ఈ ప్లాంటు మెరుగైన ఫలితాలు అందిస్తే మిగిలిన రాష్ట్రాల్లో కూడా దీనిని అమలు చేయవచ్చున్నారు. అలాగే దేశ విదేశాల్లో విద్యుత్ రవాణాకు అమలు చేస్తున్న విధానాలను పవర్‌పాయింట్ ప్రజెన్టేషన్ ద్వారా తెలియజేశారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యుత్ కార్ల తయారీలో ఏపీ ముందంజలో ఉందన్నారు. ఈ నెల 24న భాగస్వామ్య సదస్సు సందర్భంగా చంద్రబాబు వాటిని ప్రారంభిస్తారన్నారు. ముందుగా వాటిని ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన పిమ్మట ప్రజారవాణాకు అందుబాటులోనికి తెస్తామన్నారు. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలకు పెట్రోలు బంకుల మాదిరిగా ఛార్జి స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ క్లే స్ట్రేంజర్, కో ఆర్డినేటర్ వింద్యా త్రిపాఠి, అసోసియేట్ మార్షల్ అబ్రాం,సీనియర్ అసోసియేట్ ర్యాన్ లామెల్ తదితరులు పాల్గొన్నారు.

నా కుమార్తెకు న్యాయం చేయండి



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఒక యువకుడి చేతిలో మోసపోయిన తన కుమార్తెకు న్యాయం చేయాలని కోరుతూ చిలకపేటకు చెందిన బొంది చిన్న అప్పారావు అనే వ్యక్తి ప్రజావాణిలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశాడు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ తన కుమార్తె ఈ నెల 7వ తేదీన కడుపు నొప్పిగా ఉందని చెప్పడంతో ఆస్పత్రికి తీసుకెళ్లామని,అయితే పరీక్ష జరిపిన వైద్యులు ఆమె గర్భవతి అని తేల్చారని వాపోయాడు. తన కుమార్తెను వివరాలు అడిగితే పార్థు అనే వ్యక్తి ప్రేమ పేరుతో మోసం చేసినట్టు పేర్కొందన్నారు. వెంటనే తమకు న్యాయం చేయాలని కోరాడు.

ప్రజలకు వరం ఆరోగ్య రక్ష



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: "ఆరోగ్య రక్ష" పథకం సామాన్య ప్రజానికానికి వరం వంటిదని, కేవలం రూ.1200/- ప్రీమియం చెల్లించి రూ. 2లక్షల వరకు వ్యక్తిగత ఆరోగ్య బీమా పొందవచ్చని జిల్లా కలెక్టరు ప్రవీణ్ కుమార్ తెల్పారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఆయన ఆరోగ్య రక్ష "గోడ పత్రికను" విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ పథకంలో సామాన్య ప్రజలను నమోదు చేయడానికి స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సేవాసంస్థలు, పాడేరు ఐ.టి.డి.ఎ.వారి సహకారం తీసుకొంటామని జిల్లా కలెక్టరు తెల్పారు. విశాఖ జిల్లాలో 61 ప్రభుత్వ ప్రవేటు ఆసుపత్రులలో 1044 రకాల వ్యాధులకు ఉచిత చికిత్సనందిస్తారన్నారు. ఆసుపత్రిలో వున్నప్పుడు వైద్యంతో పాటు ఉచిత భోజనం అందిస్తారన్నారు. ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ చేసిన సమయంలో 11రోజులకు సరిపడా మందులిస్తారన్నారు. బి.పి., షుగర్ లాంటి దీరకాలిక వ్యాధులున్న వారు అధిక ప్రీమియం కట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రజా సాధికారిక సర్వేలో పేర్లు నమోదు చేసుకొన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎవరైనా, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు కూడా సభ్యత్వం పొందవచ్చన్నారు. నేడు ప్రవేటు సంస్థలు అందిస్తున్న పాలసీలతో పోలిస్తే దీని ప్రీమియం చాలా తక్కువని మరియు రాష్ట్ర ప్రభుత్వ భద్రత కలదని తెల్పారు. ప్రీమియం చెల్లించుటకు, మరిన్ని వివరాలకు జిల్లాలో ఏర్పాటు చేసిన 9885409814 , 9989921888, 7396400760 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని కలెక్టరు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.రమేష్ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ సెంటర్లు ప్రారంభం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ముస్లిం మహిళలకు కుట్టు పనిలో శిక్షణ ఇచ్చేందుకు గాను విజయనగరం జిల్లాలో ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రెండు శిక్షణ కేంద్రాలను వెల్ఫేర్ ఆఫీసర్ కె. అన్నపూర్ణ ప్రారంభించారు. కంటోన్మెంట్ మసీదు సమీపంలో ,అబాదు వీధిలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎండీ షంషుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

రామ్ గోపాల్ వర్మను అరెస్ట్ చేయాలి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఆడవారిని నగ్నంగా.అశ్లీలముగా చూపించే సినిమా తీసి యువతను పెడదారి పట్టించే గాడ్ & సెక్స్ సినిమా తీసిన రాంగోపాల్ వర్మను వెంటనే అరెస్టు చేయాలని, ఆ సినిమా రిలీజ్‌ను నిలిపివేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ చిన్నారి డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడవారిని సెక్స్ సింబల్‌గా చూపించే చిత్రాలను పూర్తిగా రద్దు చేయాలన్నారు. ఇలాంటి చిత్రాల కారణంగానే 30 రోజుల పాపల నుండి 60 సంవత్సరాల ఆడవారి పై కూడా అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రశ్నించిన మహిళల పట్ల నోటికొచ్చినట్లు మాట్లాడిన రామ్ గోపాల్ వర్మను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు.

రైల్వే ఉద్యోగాలపై రచ్చ



విజయనగరం : రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు విడుదల చేసిన గ్రూప్ డి నోటిఫికేషన్‌పై విద్యా ర్థులు, నిరుద్యోగులు ఆందో ళన చేపట్టారు. పదో తరగతి చదివిన వారితో పాటు అదనంగా ఐటీఐ, టెక్నికల్ అభ్యర్థులకు కూడా అవకాశం కల్పిం చడాన్ని నిరసిస్తూ విద్యా ర్థులు, నిరుద్యోగులు ఆందోళనకు దిగారు. విజయనగరం కోట జంక్షన్ నుంచి రైల్వేస్టేషన్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. వీరి ర్యాలీని అడ్డుకొనే ప్రయత్నం చేశారు. దీంతో నిరుద్యోగులు రోడ్డుపై బైఠాయించారు. పెద్ద ఎత్తున విద్యార్థులు తరలి రావడంతో పోలీసులకు విద్యార్థుల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితిని అదుపు చేయడానికి లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది. పలువురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

మాంగనీసు తవ్వకాలను వ్యతిరేకంగా ధర్నా



సాలూరు : సాలూరు మండలం, పట్టుచెన్నూరు పంచాయతీ, శిఖపరువు గ్రామం వద్ద 22 ఎకరాల్లో మాంగనీసు ఖనిజం తవ్వకానికి తాడంగి నాగయ్య అండ్ కో మైనింగ్ కంపెనీ సిద్ధపడడాన్ని నిరసిస్తూ సాలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద దర్నా నిర్వహించారు. శిఖపరువు మాంగనీసు త్రవ్వకాల వ్యతిరేక ప ఓరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో పలువురు నాయకులు మాట్లాడుతూ శిఖపరువు కొండల చుట్టూ ఉన్న శిఖపరువు, కోమటిపలస, నిమ్మలపాడు, కొత్తూరు, ముడకారు, బర్లగూడ, కోనదార, టొలియాంబ, పగులుచెన్నారు. ఎగువ మెండంగి, సాలిపిగూడ గ్రామాల భూములకు జీడితోటలకు, పోడు పంటలకు తీవ్రంగా నష్టం జరుగుతోందని ఆరోపించారు. కొండలు నుంచి వచ్చే ఊటజలాలు ఇంకిపోయి గెడ్డలు పూర్తిగా నాశనం అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా త్రవ్వకాలను నిలిపివేయాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ సభ్యులు జి.లక్ష్మణరావు, బంగారమ్మ, బిరుసు సామి తదితరులు పాల్గొన్నారు.


ఎంవీజీఆర్ ఆధ్వర్యంలో ఐదు రోజుల వర్క్‌షాపు



విజయనగరం : ఎంవిజిఆర్ కాలేజీలో ఐదు రోజుల పాటు విద్యార్థులలో స్వయం ఉపాధి నైపుణ్యాభివృద్ధికి సంబంధించి వర్క్‌షాపు నిర్వహిస్తున్నారు. ఈ ఐదు రోజుల శిక్షణా శిబిరంలో విద్యార్థులకు వివిధ వ్యాపార అంశాలపై అవగాహన కల్పిస్తారు. విద్యార్థులు సోషల్ మీడియా, కస్టమర్స్ యొక్క అభిప్రాయాలు గురించి తెలుసుకుని వ్యాపారంలో ఏవిధంగా వాటిని ఉపయోగించుకోవచ్చో తెలుసుకుంటారు. ఈ కార్యక్రమానికి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముఖ్యఅతిధిగా సిజిఐ కన్సల్టింగ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక పరిస్థితులలో వ్యాపార సంస్థల యొక్క పాత్ర, వాటికున్న అవకాశాలు గురించి వివరించారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి

రణస్థలం (న్యూస్‌లీడర్): రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా ఆరుతడి పంటలను వేసుకోవాలని వ్యవసాయశాఖ జెడి రామారావు తెలిపారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలో పతివాడ పాలెం, అర్జునవలస, కంబాలపేట గ్రామంలో రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్నలో జీరోటిల్లేజ్ ఉండడం వలన తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చున్నారు. అలాగే మొక్కజొన్న విత్తనాలను ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తుందన్నారు. వ్యవసాయంలో సేంద్రియ వ్యవసాయం వలన భూమి సారవంతంగా ఉంటుందని, ఘనజీవామృతం ఉపయోగించడం వలన భూమిలో సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. వివిద కషాయాలు వాడడం వలన తక్కువ ఖర్చుతో ఆరోగ్యవంతమై పంటలను పండించ వచ్చన్నారు. భూములో మట్టినమోన పరీక్షలు చేయడం వలన భూములో ఉన్న లోపాలను గుర్తించ వచ్చన్నారు. రైతులకు ఆరుతడి పంటలకు సంబందించి పెసర, మినుములు, మొక్కజొన్న తదితర అపరాలను 50 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ సదస్సులో ఉద్యానవనంశాఖ అధికారి అనూష, ఎఈవో లీలామోహన్, ఎంపిఈవోలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జెడి

ప్రధాన మంత్రి ఎక్స్‌లెన్స్ అవార్డు రేసులో విజయనగరం



విజయనగరం, న్యూస్‌లీడర్: జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ యంత్రాంగం, జిల్లా ప్రజానీకం చేస్తున్న సమిష్టి కృషికి మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. వంద గంటల్లో పదివేల మరుగుదొడ్ల నిర్మాణానికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు లభించడం తోపాటు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నుండి ఇప్పటికే ప్రశంసలు లభించాయని కలెక్టర్ వివేక్ యాదవ్ అన్నారు. ఇప్పుడు ఇదే అంశంపై ప్రధానమంత్రి ఎక్స్‌లెన్స్ అవార్డుల రేసులో జిల్లా నిలిచిందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను అత్యుత్తమంగా అమలు చేసినందుకు, పాలన రంగంలో వినూత్న పద్ధతులను ప్రవేశపెట్టినందుకు ప్రధాన మంత్రి ఎక్స్‌లెన్స్ అవార్డులను అఖిల భారత సర్వీసు అధికారులకు కేంద్ర ప్రభుత్వం గత మూడేళ్లుగా అందజేస్తోందని తెలిపారు. ఈ విభాగంలో అందజేయనున్న అవార్డులో రేసులో విజయనగరం జిల్లా కూడా ఈ ఏడాది నిలిచిందని, కేంద్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల అమలు, ఇన్నోవేషన్స్ విభాగాల్లో ఇచ్చే అవార్డుల రేసులో మన జిల్లా కూడా ఈ ఏడాది 3500 నామినేషన్లు కేంద్ర ప్రభుత్వానికి అందాయని, వీటిలో ఇన్నోవేషన్స్ కేటగిరిలో దేశంలోని 640 జిల్లాల నుండి వెయ్యి దరఖాస్తులు అందాయన్నారు. ఈ విభాగంలోనే ఆరు అంశాల్లో దరఖాస్తు చేసిందని, ఈ విభాగంలో అవార్డుల తుది ఎంపిక కోసం దేశంలోని 22 జిల్లాలు ఎంపిక చేయగా అందులో మన జిల్లా ఒకటని తెలిపారు.



కష్టాలు కనిపించవా

వృద్ధులు, వికలాంగులు ఆందోళన

మెంటాడ : కాటికి కాళ్లు చాచే వృద్ధులు, తోడు లేనిదే కదలలేని వికలాంగులు కన్నీటి కష్టాలు ప్రభుత్వానికి అధికారులకు పట్టడం లేదా అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యదర్శి టి.రమణమ్మ ప్రశ్నించారు. సోమవారం మండల కాంప్లెక్స్ ఆవరణలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ వృద్ధులను, వికలాంగులను వితంతువులు కష్టాలు వింటే మనస్సు చలించి పోతుందని అన్నారు. అధికారుల కుటుంభాలలో ఇదే పరిస్థితి నెలకొంటే ఇలానే స్పందిస్తారని ప్రశ్నించారు. నూరుశాతం వైకల్యం కలిగిన భర్త చనిపోయిన ఏళ్లు గడుస్తున్నా 70 ఏళ్లు పైబడినా సామాజిక పింఛను మంజూరు చేయకపోవడం విడ్డూరం అన్నారు. ఇటువంటి బడుగులపై రాజకీయం చెయ్యడం దుర్మార్గమని ఆవేదన చెందారు. అధికారులు నిర్లక్ష్యం, రాజకీయ జోక్యంనకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆమె పేర్కొన్నారు. కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తున్నట్లు ఆమె చెప్పారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కువ, పెదచామలాపల్లి తదితర గ్రామాలకు చెందిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ భాధితులకు తక్షణమే న్యాయం చేయాలి

రణస్థలం, (న్యూస్‌లీడర్) : అగ్రిగోల్డ్ భాదితులకు తక్షణమే ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ మండలకేంద్రంలో నేదురిలేనిరహరదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు, శ్రీనివాసరావు, గౌరినాయుడు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ భాదితులు సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ,లేని ఎడల ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని అగ్రిగోల్డ్ భాదితులు తగిన బుద్ధి చెబుతారని వారు మండిపడ్డారు. అగ్రిగోల్డ్ ఆస్తులు అప్పులకు మించి ఉన్నాయని, వాటి తక్షణమే అమ్మి భాదితులు న్యాయం చేయాలని కోరారు. అగ్రిగోల్డ్ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో టిడిపికు గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ ఏజెంట్లు వి రామకృష్ణ,కె వెంకటరావు,కె సూర్యనారాయణ,వి గుప్తేశ్వరరావు,డి సాయిరామ్,టి బ్రహ్మాజీ,ఎస్ గోవిందరావు,ఎం సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరహారదీక్ష చేస్తున్న అగ్రిగోల్డ్ ఏజెంట్లు

పవన్ చిన్నపిల్లాడిలా వ్యవహరిస్తున్నారు

మార్చి 21న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి తీరుతాం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు



విజయవాడ :

సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీరుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు నిప్పులు చెరిగారు. కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం విషయంలో పవన్ కల్యాణ్ చిన్నపిల్లాడిలా ప్రవర్తిస్తున్నారని, అవిశ్వాస తీర్మానం పెట్టాలని మొదట సవాలు చేసింది పవన్ కల్యాణ్ అని, ఆయన సలహాను స్వీకరించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవిశ్వాసం తీర్మానం పెట్టేందుకు ముందుకొచ్చారని స్పష్టం చేశారు. తన పార్టనర్ చంద్రబాబును ప్రశ్నించకుండా.. ప్రత్యేక హోదా కోసం మొదటినుంచీ పోరాడుతున్న వైఎస్ జగన్‌పై వ్యాఖ్యలు చేయడం ఏమిటని పవన్ తీరుపై మండిపడ్డారు. హోదా కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. అవిశ్వాస తీర్మానం ఐదో తారీఖున పెట్టండి.. ఆరో తారీఖున పెట్టండంటూ పవన్ చైల్డిష్‌గా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన వ్యాఖ్యలతో సంబంధం లేకుండా తమ పోరాటవ్యూహంలో భాగంగా ముందుకెళుతామని స్పష్టం చేశారు. మార్చి 5వ తేదీ నుంచి తమ పార్టీ ఎంపీలు పార్లమెంటులో ఆందోళనలు కొనసాగిస్తారని, మార్చి 21న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో తప్పకుండా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని తేల్చిచెప్పారు.

హోదా కోసం..

'ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని వైఎస్ జగన్ మొదటినుంచి నినదిస్తున్నారు. హోదాపై పోరాటంలో భాగంగా మార్చి 1న కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు నిర్వహిస్తాం. మార్చి 5 నుంచి పార్లమెంటులో ఉద్యమం చేయాలని నిర్ణయించాం. అప్పటికీ దిగిరాకుంటే ఎంపీలు రాజీనామా చేస్తారని వైఎస్ జగన్ ఇప్పటికే ప్రకటించారు. అవిశ్వాస తీర్మానం పెట్టాలని పవన్ చెప్పారు.. మేం దానికి కట్టుబడి ఆయన సలహాను స్వీకరించాం. అవిశ్వాసం విషయంలో పవన్ భాషాప్రయోగం తప్పు.. వైఎస్ జగన్ ఇందుకోసం సవాల్ చేయలేదు. మీ సలహాను స్వీకరిస్తున్నామని మాత్రమే వైఎస్ జగన్ చెప్పారు.

మీ పార్టనర్ టీడీపీని ఒప్పించాలని పవన్‌కు చెప్పాం. కానీ పవన్ కల్యాణ్‌చిన్నపిల్లాడిలా వ్యవహరిస్తున్నారు. అవిశ్వాసం ఎప్పుడు పెట్టాలనేది మీరు చెప్పేది కాదు. ఇప్పటికే మేం షెడ్యూల్ ఖరారు చేసుకున్నాం, షెడ్యూల్ ప్రకారం ముందుకెళ్తాం' అని అంబటి స్పష్టం చేశారు.

బాబునే నమ్ముతారా?

'అవిశ్వాసం తలా, తోక లేనిదని, దాని వల్ల ప్రయోజనం ఉండదని చంద్రబాబు అంటున్నారు. అవిశ్వాసం తప్పు అని చంద్రబాబు చెప్తున్నా మీరెందుకు స్పందించడం లేదు. ఎందుకు ఆయనను పల్లెత్తుమాట అనడం లేదు. పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన వెంటనే చర్చకు వస్తుంది. అలా చర్చకు రావాలంటే 50మంది ఎంపీల మద్దతు కావాలి. లేకపోతే.. అవిశ్వాసాన్ని తీసి పక్కన పెడతారు. కాబట్టి అవిశ్వాసానికి ముందే 50మంది ఎంపీల మద్దతు కూడగట్టాలి' అని అంబటి అన్నారు.

వివరణ ఇవ్వాల్సిన బాధ్యత పవన్‌దే

'పవన్ మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు కానీ.. చంద్రబాబును ప్రశ్నించడం లేదు. మా మీద ఆయనకు హక్కు లేదు. కానీ చంద్రబాబుపై ఉంది. బాబుకు ఓట్లు వేయమని చెప్పింది పవనే అన్న భావన ప్రజల్లో ఉంది. కేంద్రం హోదాకు బదులు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినప్పుడు అది పుచ్చిపోయిన, పాచిపోయిన లడ్డూలని మీరు బీజేపీ తప్పుబట్టారు కానీ, చంద్రబాబుకు ఒక్క మాట అనలేదు. పాచిపోయిన లడ్డూలు అద్భుతంగా ఉన్నాయన్న చంద్రబాబును ప్రశ్నించలేదు' అని పవన్ తీరును అంబటి తప్పుబట్టారు. చంద్రబాబుపై పవన్ ఎందుకు కామెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఎక్కడో ఏదో జరుగుతుందన్న భావన ప్రజల్లో ఉందని, దీనిపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత పవన్‌పై ఉందని స్పష్టం చేశారు. అవిశ్వాస తీర్మానం పెట్టేముందు కేంద్ర కేబినెట్ నుంచి టీడీపీ తప్పుకోవాలంటూ చంద్రబాబును ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు.

'మీరు అధికారంలోకి తీసుకొచ్చిన పార్టీకి 20మంది ఎంపీలు ఉన్నా.. వారిని ఒప్పించకుండా.. పక్క నున్న తమిళనాడు, కర్ణాటకను ఒప్పిస్తారా' అని పవన్‌ను ప్రశ్నించారు. పవన్ మద్దతు ఇచ్చినా.. ఇవ్వకపోయినా మార్చి 21న కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని, వెనుదిరిగే ప్రసక్తేలేదని అంబటి స్పష్టం చేశారు. పవన్ ఓ కమిటీ వేశారని, దాని ద్వారా ఆయన ఏం తెలుసుకున్నారని ప్రశ్నించారు.

మాజీ గవర్నర్ తివారీకి తీవ్ర అస్వస్థత..

72 గంటలు గడిస్తే కానీ చెప్పలేమన్న వైద్యులు

ఢిల్లీ:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్డీ తివారీ (92) తీవ్ర అస్వస్థతతో ఢిల్లీలోని మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేరారు. ఐసీయూలో చికిత్స అందిస్తున్న వైద్యులు 48 నుంచి 72 గంటలు గడిస్తే కానీ ఏ విషయమూ చెప్పలేమన్నారు. జ్వరం, రక్తపోటుతో బాధపడుతూ తివారీ ఆసుపత్రిలో చేరినట్టు తెలిపారు.

మధ్యాహ్నం ఇన్ఫెక్షన్ కారణంగా జ్వరం సోకగా, ఆ వెంటనే రక్తపోటు భారీగా తగ్గిందని వైద్యులు చెప్పారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ ముఖర్జీ, కార్డియాలజిస్ట్ డాక్టర్ సుమీత్ సేథి బృందం తివారీకి వైద్య సేవలు అందిస్తున్నట్టు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. గుండె, మెదడుకు పలు పరీక్షలు నిర్వహించామని, రిపోర్టులు రావాల్సి ఉందని వైద్యులు పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబరులో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన తివారీ ఇదే ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు.



యూపీఏ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా పనిచేసిన తివారీ రాజభవన్‌లో రాసలీలలు నిర్వహించినట్టు వార్తలు వచ్చాయి. అప్పట్లో దేశంలో ఈ వార్త పెద్ద సంచలనమైంది. దీంతో స్పందించిన కేంద్రం ఆయనను బర్తరఫ్ చేసింది.

ఎన్నికల్లో ఆమె పోటీ పడితే చిత్తుగా ఓడిస్తాను

ఓప్రా విన్ ఫ్రేపై ట్రంప్ చిందులు



అమెరికా:

అమెరికన్ మీడియా ఎంటర్ ప్రెన్యూర్, టీవీ సలహాదారు, ప్రముఖ టాక్ షో నిర్వాహకురాలు ఓప్రా విన్ ఫ్రేపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ ఏడాది పాలనపై చర్చావేదికను ఏర్పాటు చేసి, ఆయన విధానాలను ఆమె తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన ట్రంప్ అభద్రతా భావంతోనే తనపై ఓప్రా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆమె తనకు బాగా తెలుసని చెప్పిన ట్రంప్, గతంలో తనను ఇంటర్వ్యూ చేసిన సమయంలో ఆమెను దగ్గరగా పరిశీలించానని అన్నారు. ఆ ఇంటర్వ్యూలో ఆమె అడిగిన ప్రశ్నలన్నీ పక్షపాతంగానే ఉన్నాయని విమర్శించారు. ఇప్పుడు తనపై ఆమె చేస్తున్న ఆరోపణలు అసంబద్ధమైనవని ఆయన చెప్పారు. అసత్య ఆరోపణలతో ఆమె ప్రజలను ఆకర్షించాలని చూస్తోందని విమర్శించారు. వచ్చే అధ్యక్ష ఎన్నికల్లో తనతో ఆమె పోటీ చేస్తే చిత్తుగా ఓడిస్తానని చెప్పారు. కాగా, తరువాత జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఓప్రా పోటీ చేసే అవకాశముందని అమెరికన్ మీడియా పేర్కొంటోంది. దానిని ఆమె సన్నిహితులు కూడా అంగీకరిస్తుండడం విశేషం.

22న విజయవాడలో మెగా ఉద్యోగ మేళా

అమరావతి:

విజయవాడలోని ఆంధ్ర లయోలా ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 22న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ఉద్యోగ మేళాలో పీహెచ్‌పీ డెవలపర్, ఆండ్రాయిడ్ డెవలపర్, ఆపరేషన్స్ అసోసియేట్, బీపీవో, మర్చెంట్ నేవీ, ఫీల్డ్ రీసెర్చ్ ఉద్యోగాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. పీహెచ్‌పీ డెవలపర్, ఆండ్రాయిడ్ డెవలపర్ ఉద్యోగాలకు 2015, 2016, 2017లో బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులు, ఆపరేషన్స్ అసోసియేట్, బీపీవో ఉద్యోగాలకు 2015, 2016, 2017లో ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలని వెల్లడించారు. మర్చెంట్‌నేవీ ఉద్యోగాలకు 2015, 2016, 2017లో బీటెక్ పూర్తి చేసినవారితోపాటు ప్రస్తుతం చివరి ఏడాది చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఫీల్డ్‌రీసెర్చ్ ఉద్యోగాలకు మాత్రం డిగ్రీ, బీటెక్, ఎంబీఏ పూర్తయిన, పూర్తికాకపోయిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 'engineering.apsscdc.in/careers/ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9948206501, 8309213431 నంబర్లలో సంప్రదించవచ్చని వివరించారు.

అది రిజర్వ్ బ్యాంకు నిఘా వైఫల్యమే

వెంటనే నివేదిక కోరిన కేంద్రం



పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఇటీవల వెలుగులోకి వచ్చిన కుంభకోణం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, ఈ మొత్తం తప్పంతా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వైఫల్యంతోనే జరిగిందని కేంద్రం వ్యాఖ్యానించింది. బ్యాంకులో జరుగుతున్న మోసాన్ని ముందే కనిపెట్టడంలో ఆర్బీఐ విఫలమైందని, అసలేం జరిగిందో వెల్లడించాలని ప్రధాని కార్యాలయం ఇప్పటికే ఆర్బీఐని కోరింది. ఈ కేసులో ఇప్పటివరకూ మొత్తం ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

ఏడు సంవత్సరాల పాటు బ్యాంకుల నుంచి గ్యారెంటీ లెటర్లు తీసుకుని ఎడాపెడా రుణాలను పొందుతుంటే, ఏ దశలోనూ పట్టుబడక పోవడం వెనుక బ్యాంకింగ్ వ్యవస్థపై ఉండాల్సిన నిఘా విఫలమైనట్టేనని భావిస్తున్న కేంద్రం ఈ మేరకు నివేదిక ఇవ్వాలని ఆర్బీఐని ఆదేశించింది. ఇదే సమయంలో ఆర్బీఐ నిఘా విభాగంలో పని చేస్తున్న ముగ్గురు అధికారుల ప్రమేయం కుంభకోణం వెనుక ఉండవచ్చన్న అనుమానాలు తలెత్తుతుండటంతో కేసును విచారిస్తున్న అధికారులు వారిని ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

రైల్వే పోస్టుల భర్తీలో వయోపరిమితి పెంపు



మాతృభాషలోనే పోటీ పరీక్షలు

హర్షం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు

ఢిల్లీ:

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) నిరుద్యోగులకు తీపి కబురు చెప్పింది. అభ్యర్థుల వయో పరిమితిని పెంచడంతోపాటు, పరీక్షలను మాతృ భాషలోనే నిర్వహించనున్నట్లు పేర్కొంది. రైల్వేలో వివిధ పోస్టుల భర్తీ కోసం ఆర్ఆర్‌బీ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 90 వేల ఉద్యోగాల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ సందర్భంగా నోటిఫికేషన్‌లో పలు మార్పులు చేసింది. వయోపరిమితి పెంచాలంటూ బీహార్, మాతృభాషలోనూ పరీక్షలు నిర్వహించాలంటూ కేరళ అభ్యర్థులు చేస్తున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ మార్పులు చేసింది. అసిస్టెంట్ లోకోపైలట్ పోస్టులకు జనరల్ కేటగిరీ అభ్యర్థుల వయోపరిమితిని 28 ఏళ్ల నుంచి 30 ఏళ్లకు పెంచగా, ఓబీసీ అభ్యర్థుల వయోపరిమితిని 33 ఏళ్లకు పెంచింది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల వయోపరిమితిని 33 నుంచి 35 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గ్రూప్-డి పోస్టుల్లో జనరల్ అభ్యర్థుల వయో పరిమితిని 28 నుంచి 30 ఏళ్లకు పెంచింది. ఓబీసీలకు 36, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల వయోపరిమితిని 38 ఏళ్లకు పెంచింది. ఇక ఇప్పటి వరకు పరీక్షలను హిందీ, ఇంగ్లిష్ భాషల్లో నిర్వహించగా ఇకపై తెలుగు, తమిళం, కన్నడ, మల యాళం, ఒరియా, బెంగాలీ భాషల్లోనూ నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. రైల్వే బోర్డు నిర్ణయంపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మ్యాన్‌హోల్స్ శుభ్రం చేసే రోబోలు



తిరువనంతపురం:

మ్యాన్‌హోల్స్ శుభ్రం చేసేందుకు త్వరలోనే రోబోలు అందుబాటులోకి రానున్నాయి. కేరళలో మరి కొన్ని రోజుల్లోనే ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. జెన్‌రోబోటిక్స్ అనే స్టార్టప్ కంపెనీ ఈ రోబోను తయారుచేయగా ఇటీవల దానిని విజయవంతంగా ప్రయోగించారు. ట్రయల్ రన్ విజయవంతమైనట్లు అధికారులు తెలిపారు. రోబోను వచ్చే వారం నుంచి మ్యాన్‌హోల్స్ శుభ్రం చేసేందుకు ఉపయోగిస్తామని కేరళ వాటర్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.శైనమోల్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పట్ల కేరళ ప్రభుత్వం చాలా ఆసక్తిగా ఎదురుచూస్తోందన్నారు. రోబోలో వైఫై, బ్లూటూత్, కంట్రోల్ ప్యానల్స్ ఉంటాయి. దీనికి నాలుగు చేతుల్లాంటి పరికరాలు, బకెట్ సిస్టమ్ అనుసంధానమై ఉంటుంది. పైపు లీకేజీలు, పరిశుభ్రతకు సంబంధించిన సమస్యలను అధిగమించేందుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని, అలాగే స్థానిక స్టార్టప్‌లను, యువత టాలెంట్‌ను ప్రోత్సహించేందుకు ఈ రోబోల అభివృద్ధికి మొగ్గు చూపినట్లు అధికారులు తెలిపారు. తొలుత ఈ రోబోను తిరువనంతపురంలో ఉపయోగించనున్నట్లు చెప్పారు. అక్కడ దాదాపు 5000 మ్యాన్‌హోల్స్ ఉన్నాయి. మ్యాన్‌హోల్స్ శుభ్రం చేసే రోబోను జెన్‌రోబోటిక్స్‌కు చెందిన తొమ్మిది మంది యువ ఇంజినీర్లు తయారుచేశారు.

21న ఏపీ మంత్రివర్గ సమావేశం



అమరావతి:

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం రెండ్రోజుల ముందే జరగనుంది. ఈ నెల 23వ తేదీన ఢిల్లీలో కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర సమస్యలపై కీలక సమావేశం ఉన్నందున..., ఆ రోజు నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం తేదీని ముందుకు జరిపారు. 21వ తేదీ బుధవారం ఉదయం పదిన్నర గంటలకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. 23వ తేదీన ఢిల్లీలో జరిగే సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్‌తో పాటు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్, విభజన వ్యవహారాల కార్యదర్శి ప్రేమ్‌చంద్రారెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి రవిచంద్ర, మౌలికవసతులు, పెట్టుబడుల శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ ఇతర అధికారులు పాల్గొననున్నారు. విభజన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తున్న ఒత్తిడి కారణంగా ఈ నెల 23న ఏపీకి చేయాల్సిన ఆర్థిక సాయం, ఇప్పటి వరకు చేసిందేమిటి తదితర అంశాలపై కేంద్ర హోంశాఖ కీలక సమావేశం నిర్వహించనుంది. ఈమేరకు సమావేశం ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి కార్యాలయం నుంచి హోంశాఖకు ఆదేశాలు వెళ్లినట్లు తెలుస్తోంది. కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాజీవ్ గౌబ నేతృత్వంలో జరిగే ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ లోటు భర్తీ, ప్రత్యేక హోదాతో సమానమైన లబ్ధి కోసం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ, అందులో భాగంగా విదేశీ రుణ సాయంతో నడిచే ఈఏపీలు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద చేయాల్సిన సాయం తదితర అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. విశాఖ రైల్వే జోన్ నుంచి రామాయపట్నం పోర్టు అభివృద్ధి, దుగరాజపట్నం పోర్టు ఏర్పాటు తదితర అంశాలపై కీలకంగా చర్చించి ఓ అభిప్రాయానికి రానున్నట్లు తెలుస్తోంది.

సిరియా దాడుల్లో 94 మంది మృతి

డమస్కస్:

సిరియాలో జరిగిన వైమానిక దాడుల్లో 94 మంది మృతిచెందారు. మరో 20 మంది గాయపడ్డారు. డమస్కస్‌కు సమీపంలో ఉన్న ఈస్టర్న్ గౌటా ప్రాంతంలో ఈ దాడి జరిగింది. సిరియా ప్రభుత్వ దళాలు ఈ దాడులు చేసినట్లు తెలుస్తున్నది. సిరియా ఆర్మీ కూడా ఉగ్ర స్థావరాలను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. మిలిటెంట్లపై దాడులు జరుగుతున్నట్లు డమస్కస్ ప్రభుత్వం వెల్లడించింది. గత 24 గంటల్లో ఈ దాడులు చోటుచేసుకున్నాయి. 2013 నుంచి ఈస్టర్న్ గౌటా మిలిటెంట్ల ఆధీనంలో ఉన్నది. అక్కడ సుమారు 4 లక్షల మంది జీవిస్తున్నారు. డమస్కస్ సమీపంలో మిలిటెంట్ల ఆధీనంలో ఉన్న ఏకైక ప్రాంతం అది.



ఐఓసీ డైరెక్టర్‌గా రంజన్ మహాపాత్రో



విశాఖపట్నం,న్యూస్‌లీడర్:

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్‌గా రంజన్ మహాపాత్రో బాధ్యతలు స్వీకరించారు.ఇంత వరకు ఆయన వెస్ట్ బెంగాల్ స్టేట్ ఐఓసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. బిట్స్ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్‌లో పట్టా పొందిన ఆయన, భువనేశ్వర్‌లోని క్జేవియర్ ఇనిస్టిట్యూట్ నుంచి పోస్టుగ్రాడ్యుయేషన్ డిగ్రీ పొందారు. 1987లో ఐఓసీలో ఉద్యోగం చేపట్టిన ఆయన వివిధ విభాగాల్లో అనేక హెూదాల్లో పని చేశారు. ఆయన నేతృత్వంలోని వెస్ట్‌బెంగాల్ ఐఓసీ విశేష ప్రగతిని సాధించింది.కొత్త కొత్త విషయాలను ఆవిష్కరించే విషయంలో రంజన్ మహాపాత్రో ముందంజలో ఉంటారు.

కమల్‌కు కేజ్రీవాల్, మమత ఆశీర్వాదం




న్యూఢిల్లీ :

ప్రముఖ నటుడు కమల్ హాసన్ బుధవారం రాజకీయ పార్టీని స్థాపించబోతున్న సంగతి తెలిసిందే. తమిళనాడులోని మదురైలో ఆయన రాజకీయ పార్టీని ప్రకటించి.. విధివిధానాలు వెల్లడించనున్నారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, వామపక్ష పార్టీలకు చెందిన సీనియర్ నేతలు హాజరుకాబోతున్నారు. మదురైలో పార్టీని ప్రకటించిన అనంతరం కమల్ నేరుగా రామేశ్వరం వెళ్లనున్నారు. అక్కడ ఉన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సమాధిని దర్శించుకొని.. తన రాజకీయ యాత్రను ప్రారంభిస్తారు.

రాజకీయాల్లోకి వస్తున్నానని గతంలోనే ప్రకటించిన కమల్ రాష్ట్రమంతటా పర్యటిస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ యాత్రలో భాగంగా ఆయన తమిళనాడు ప్రజలను నేరుగా కలుసుకొని.. వారి కష్టనష్టాలు, ఆకాంక్షలు తెలుసుకొన్నారు. ఈ సన్నాహాల్లో భాగంగా ఇప్పటికే కమల్ సూపర్ స్టార్ రజనీకాంత్, డీఎండీకే అధినేత కెప్టెన్ విజయ్ కాంత్‌లతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన సంగతి తెలిసిందే.


కొత్త ఊసులు

ఆవు కడుపులో 80 కేజీల పాలిథిన్ వ్యర్థాలు



ఆవు కడుపులో 80 కేజీల పాలిథిన్ కవర్లు తొలగించారు. పాట్నాలోని బీహార్ వెటర్నరీ కాలేజీలో ఆరేళ్ళ వయసు కలిగిన ఆవుకు శస్త్రచికిత్స చేసి వైద్యులు ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను తొలగించారు. పశువుల కడుపులోంచి ప్లాస్టిక్ కాగితాలు, సంచులు తొలగించడం తరచుగా జరుగున్నా, ఇంత మొత్తంలో దొరకడం ఇదే మొదటి సారిఅని వైద్యులు చెబుతున్నారు. ఆవుకు మూడు గంటల పాటు ఆపరేషన్ నిర్వహించి, గర్భంలోని మొత్తం నాలుగు అరల నుంచి వ్యర్థాలను తొలగించినట్లు డాక్టర్ జి.డి.సింగ్ నేతృత్వంలోని వైద్యుల బృందం వెల్లడించింది. ప్రజలు పాలిథిన్ సంచులను ఉపయోగించిన తరువాత ఎక్కడ పడితే అక్కడ పడేయడంతో ఆవులు, ఇతర పశువులు తింటున్నాయని, కడుపులో అలాగే ఉండిపోతున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

ఇక్కడ ఉద్యోగులంతా మహిళలే




పూర్తిగా మహిళల చేత నిర్వహించబడుతున్న రెండవ రైల్వే స్టేషన్ రాజస్థాన్ లోని గాంధీనగర్‌లో కార్యకలాపాలు మొదలయ్యాయి. స్టేషన్ మేనేజర్, టికెట్ ఎగ్జామినర్ సహా మహిళలే పూర్తి స్థాయిలో బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ముంబయిలోని మాతుంగ స్టేషన్ మహిళలచే నిర్వహించబడుతున్న మొదటి రైల్వే స్టేషన్ కాగా జైపూర్‌లోని గాంధీనగర్ రెండవది గా నిలిచింది. ఇక్కడి మహిళా ఉద్యోగుల భద్రత కోసం 11 మంది రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు పనిచేస్తున్నారు. వారు కూడా మహిళలే కావడం విశేషం.

ఒకో రోజు రెండు లాటరీలు




అమెరికాలో ఒక మహిళకు ఒకేరోజు రెండు లాటరీలు తగిలాయి. 'లక్కీ ఫర్ లైఫ్' లాటరీలో 200 డాలర్లు లభించగా, 'షో మీ కాష్' లాటరీలో అదే రోజు 2 లక్షల డాలర్ల బంపర్ ప్రైజ్ లభించింది. లాటరీల్లో లభించిన మొత్తాన్ని బిల్లులు చెల్లించడానికి వినియోగిస్తానని ఆమె చెబుతోంది. అంతే కాకుండా తన వద్ద ఉన్న గడ్డికోసే యంత్రం తరచుగా పాడవుతూ ఉండడం వల్ల లాటరీ తగిల్తే, కొత్త యంత్రాన్ని కొనుక్కోవాలని తను తరచుగా అనుకుంటూ ఉంటానని చెప్పింది.

మోదీకి మైసూర్‌లో హోటల్స్‌లో నో రూం



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజులు మైసూరు పర్యటన సందర్భంగా అధికారులకు చిత్రమైన సమస్య వచ్చిపడింది. పెళ్ళిళ్ళ సీజన్ మొదలవడంతో నగరంలోని పెద్ద హోటళ్ళు పెళ్ళిళ్ళకు రిసెప్షన్లకు బుక్ అయిపోయాయి. దీంతో ఆయనతో పాటు వచ్చే ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, సహాయకులు, తదితరులతో కూడిన టీమ్‌కు రూమ్ దొరకని పరిస్థితి ఎదురైంది. లలితా మహల్ ప్యాలెస్‌లోను, రాడిసన్ బ్లూ హోటల్లోను ఉన్న రూములు మొత్తం ఓ పెళ్ళి కోసం బుక్ అయిపోవడంతో రూములు ఇవ్వలేమని నిర్వాహకులు చేతులెత్తేశారు. హోటల్ యాజమాన్యం పెళ్ళివారిని తేదీని మార్చుకోమని, లేదా ఇంకో హోటల్ చూసుకోమని ఒప్పించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.


కుంభకోణాల పీఎన్‌బీకి విజిలెన్స్ అవార్డులు



వేలకోట్ల కుంభకోణంలో పీకల్లోతు కూరుకుపోయిన పంజాబ్ నేషనల్ బ్యాంకుకు మూడు విజిలెన్స్ అవార్డులు వచ్చాయి. వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి సంబంధించిన 1.7 బిలియన్ డాలర్ల కుంభకోణం ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇదే బ్యాంకుకు విజిలెన్స్ అవార్డులు రావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. గడచిన మూడు సంవత్సరాలకు గాను మూడు అవార్డులను పీఎన్‌బి సొంతం చేసకుంది. కుంభకోణాలతో సంబంధం కలిగిన సంస్థలకు బ్యాంకు 293 లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్ఓయు)లు జారీచేసిన 2017 సంవత్సరంలో ఏకంగా రెండు విజిలెన్స్ అవార్డులు రావడం మరీ విశేషం. ఈ అవార్డులు కేంద్ర విజిలెన్స్ కమిషనర్ కె.వి. చౌదరి అందజేశారు.


సంచలన వార్తా పత్రిక
లీడర్
8
విశాఖపట్నం | బుధవారం 21-2-2018

అందరి ఫేవరెట్...



దువ్వాడ జగన్నాథమ్ మూవీ కన్నడ భామ పూజాహెగ్డే ఇమేజ్ ను పూర్తిగా మార్చేసింది. అంతవరకు పద్ధతిగా.. సంప్రదాయ బద్ధంగా కనిపించే పాత్రల్లో కనిపించిన పూజా ఒక్కసారిగా బికినీలో కనిపించి మెరుపులు మెరిపించేసింది. దీంతో టాలీవుడ్ ఆమె సొగసుకు ఫిదా అయిపోయింది. క్రేజీ ఆఫర్లన్నీ ఆమెను వరసగా వెదుక్కుంటూ వస్తున్నాయి. పూజాహెగ్డే దువ్వాడ జగన్నాథమ్ తరవాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పక్కన హీరోయిన్ గా చేయడానికి ఓకే చెప్పింది. శ్రీవాస్ దర్శకత్వంలో సాక్ష్యం మూవీలో చేయడానికి ఆమెకు భారీమొత్తమే ఆఫర్ చేశారనే మాట టాలీవుడ్ లో గట్టిగానే అనిపించింది. దీని తరవాత పూజా ప్రిన్స్ మహేష్ బాబు పక్కన నటించే అవకాశాన్ని దక్కించుకుందని తెలిసింది. మహేష్ ప్రస్తుతం చేస్తున్న భరత్ అనే నేను తరవాత దిల్ రాజు ప్రొడక్షన్ లో సినిమా చేయడానికి అంగీకారం తెలిపాడు. ఇందులో పూజానే హీరోయిన్ గా తీసుకోవాలని ఇప్పటికే డిసైడయ్యారు. తాజాగా యంగ్ టైగర్ ఎన్టీఆర్– మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ డైరెక్షన్ లో రాబోయే సినిమాలోనూ హీరోయిన్ ఛాన్స్ పూజాకే వచ్చిందనేది టాలీవుడ్ లో లేటెస్ట్ టాక్. వరసపెట్టి అల్లు అర్జున్.. మహేష్.. ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరోలతో నటించడమంటే అది మామూలు విషయం కాదు. స్టార్ హీరోయిన్లకే అరుదుగా దక్కే అవకాశాన్ని పూజా అవలీలగానే దక్కించుకుంది. చూద్దాం.. పూజా హెగ్గే ముందుముందు ఎన్ని మెరుపులు మెరిపించనుందో?





అమెరికా వెళ్లిపోయిన రామ్‌చరణ్

ఇటు రంగస్థలం.. అటు బోయపాటి సినిమా పనులు మాంచి బిజీలో ఉండగా రామ్ చరణ్ షూటింగులకు కాస్త గ్యాపిచ్చి భార్య ఉపాసనతో కలిసి అమెరికాకు విహారానికి వెళ్లాడు. దీంతో అతడు తిరిగొచ్చే వరకు రెండు సినిమాల పనులకు కాస్త బ్రేక్ పడినట్టే. బోయపాటి శ్రీను మూవీ షూటింగ్ కాస్త ఆలస్యమైనా వచ్చే ఇబ్బందేం లేదు. కానీ రంగస్థలం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కావాలంటే ముందు షూటింగ్ కంప్లీట్ అయిపోవాలి. అలాంటి తరుణంలో రామ్ చరణ్ ఫారిన్ టూర్ వెళ్లడం అభిమానులకు కాస్త అయోమయం కలిగించింది. కొంపదీసి సుకుమార్ పై ఒత్తిడి పెంచే వ్యూహమా?



ముగిసిన డీఆర్ఎం కప్ అథ్లెటిక్స్

డీఆర్ఎం కప్ అథ్లెటిక్ ఛాపింయన్ షిప్ -2018 పోటీలు ఘనంగా ముగిసాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలలతో పాటుగా , గిరిజన ప్రాంతాల నుంచి కూడా సుమారు 2,200మంది విద్యార్థులు పాల్గొన్నారు. మంగళవారం జరిగిన ముగింపు కార్యక్రమాలకు ఏఎంసీ స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి పాత్రుడు, స్పోర్ట్స్ సీనియర్ అడ్వయిజర్ నాగేశ్వరరావు, ఏజీఎస్ డీఆర్ఎం రెడ్డి, నరేంద్ర, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌లీడర్, విశాఖపట్నం





Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

21న బీసీ రుణాల ఎంపికకకు ఇంటర్వ్యూలు

మునగపాక, న్యూస్‌లీడర్:
ఈ నెల 21వ తేదీ బుధవారం వెనుబడిన తరగతులకు చెందిన వర్గాల వారికి రుణాలు పొందేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డి.శాంతలక్ష్మి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించు ఇంటర్వ్యూలకు అర్హులైన వారందరూ హాజరు కావాలని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని శాంతలక్ష్మి కోరారు. ఈ ఇంటర్వ్యూలకు వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

కేడిపేట రేంజ్ పరిధిలో పనులు భేష్: సీసీఎఫ్ రాహుల్‌పాండే


కందకాలను పరిశీలిస్తున్న సిసిఎఫ్

గొలుగొండ, న్యూస్‌లీడర్:
నర్సీపట్నం అటవీ డివిజన్‌లోని జరుగుతున్న అభివృద్ధి పనులు సంతృప్తికరంగా ఉన్నాయని అటవీశాఖ సిసిఎఫ్ రాహుల్‌పాండే అన్నారు. డివిజన్‌లోని కేడిపేట రేంజ్ పరిధిలోని మారుమూల గ్రామాలైన కన్నంపేట, పాడి అటవీ ప్రాంతంలో సుమారు 15లక్షల వ్యయంతో జరుగుతున్న కందకాల తవ్వకాలను ఈయన పరిశీలించారు. ఇప్పటికే జరిగిన కందకాలలో నీరు చేరడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాడి గ్రామంలో పెంచుతున్న 200బెడ్లు టేకు నారును పరిశీలించారు. సుమారు రూ.3లక్షల వ్యయంతో పెంచుతున్న ఈ టేకు మొక్కలను శాఖాపరంగా వినియోగిస్తామన్నారు. అనంతరం బోద్యం సమీపంలో ఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా చేపట్టిన నీలగిరి, సరుగుడు మొక్కల నర్సరీలను సందర్శించారు. ప్రస్తుతం 50వేల మొక్కలు నర్సరీలో ఉన్నాయని, మరో 50వేలు పెద్ద మొక్కలు సిద్దంగా ఉన్నాయని, వీటి మొత్తాన్ని రైతులకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇలా కేడిపేట రేంజ్ పరిధిలో లక్షలాది రూపాయల వ్యయంతో కొయ్యూరు, గొలుగొండ మండలాల్లో జరుగుతున్న పనులను పరిశీలించిన సిసిఎఫ్ రాహుల్‌పాండే పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సిసిఎఫ్ వెంట నర్సీపట్నం డిఎఫ్ఓ డాక్టర్ జి.శేఖర్‌బాబు, రేంజ్ అధికారి మహ్మద్ షఫీ, ఇతర అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

30 కిలోల గంజాయి పట్టివేత


పట్టుబడిన గంజాయి నిందితులతో పోలీసులు

రోలుగుంట, న్యూస్‌లీడర్:
మండలంలో ఒడ్డిప జంక్షన్ వద్ద పెట్రోలింగ్ జరపగా ఆటోలో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా పట్టుబడినట్లు రోలుగుంట ఎస్సై హరికృష్ణ తెలిపారు. ఏపి31టిజె 0171 నెంబరు గల ఆటోలో 30కేజీల గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఈ గంజాయి రవాణాలో సంబంధం ఉన్న ఆటో ముందు వెళ్తున్న ఏపి27డి 3789 మారుతి సుజికి కారును కూడా పట్టుకున్నామన్నారు. వీరి వద్ద 30 కేజీల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లా రౌతలపూడి మండలం జనార్దన్ పట్నంకు చెందిన చిమ్మి చంద్రరావు, శంకవరం మండలం కొట్టంగి గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్రీనులను పట్టుపడగా గంజాయి కొనుగోలు చేసే యాజమాని దుంగా మాణిక్యం పరారైనట్లు ఎస్సై తెలిపారు.

చురుగ్గా రెండో విడత స్వచ్ఛీకరణ

రావికమతం, న్యూస్‌లీడర్: మండలంలో రెండో విడతగా స్వచ్ఛీకరణ సర్వేక్షన్ కార్యక్రమం చురుగ్గా జరుగుతుంది. గతంలో రావికమతం, చినపాచిల, గుమ్మాళ్లపాడు, మత్స్యవానిపాలెం గ్రామాల్లో 1390 ఎకరాల్లో సర్వే చేశారు. దీనిలో 320 దరఖాస్తులు రైతుల నుంచి అప్పట్లో అందాయి. రెండో విడతగా జెడ్.కొత్తపట్నం, కొట్నాబిల్లి, పెదపాచిల, మరుపాక, తోటకూరపాలెం, కొమిర గ్రామాల్లో సర్వే ప్రారంభించారు. మండల సర్వేయర్ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల విఆర్ఓలు, లైసెన్సడ్ సర్వేయర్లు బృందాలుగా రోజుకు 33 ఎకరాలు మేర సర్వే చేస్తున్నారు. రికార్డుల్లో ఉన్న పేర్లు, వాస్తవంగా సాగు చేస్తున్న రైతుల వివరాలను క్రోడీకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆరు గ్రామాల్లో 67 మంది రైతుల నుంచి దరఖాస్తులు అందినట్లు సర్వేయర్ శ్రీనివాసరావు తెలిపారు.

దళితుల సంక్షేమం కోసం చంద్రన్న ముందడుగు

నాతవరం, న్యూస్‌లీడర్:
దళితుల సంక్షేమం కోసం చంద్రన్న ముందడుగు కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నేతల విజయ్‌కుమార్ అధ్యక్షతన నాతవరం మండలం జగ్గంపేట, పికెగూడెం, ఎస్‌బి.పట్నం గ్రామాల్లో చంద్రన్న ముందడుగు దళితతేజం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. దళిత వాడల్లో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దళితుల అభివృద్ధి చేసేందుకు ఈ పథకం ప్రవేశపెట్టారన్నారు. దీని ద్వారా దళిత గ్రామాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించడానికే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, టీడీపీ పార్టీ అధ్యక్షులు సందిపల్లి వెంకటరమణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, దళిత నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం విశాఖ కోఆపరేటివ్ బ్యాంకులో మంగళవారం విశాఖపట్నం కేర్ హాస్పటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నర్సీపట్నం ట్రాఫిక్ ఎస్సై మురళీధర్ ప్రారంభించారు. అనంతరం మురళీధర్‌కు వైద్య పరీక్షలు చేశారు. కేర్ హాస్పటల్ వైద్యులు డా.ఎస్.ఎన్.జగదీష్ పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూజా, కృప, తులసి, కోఆర్డినేటర్ సతీష్, కోఆపరేటివ్ జోనల్ మేనేజర్ పి.శ్రీనివాస్, మేనేజర్ కె.సత్యనారాయణ, వెలగా నారాయణరావు, అళ్ల వరప్రసాద్ 300 మంది పాల్గొన్నారు.

దారమఠంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గొలుగొండ, న్యూస్‌లీడర్: మండలంలో కొత్తమల్లంపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2007-2008లో చదివిన 10వ తరగతి చదివిన విద్యార్థులు దారమఠం దారమల్లేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో సమ్మేళనం కార్యక్రమం చేపట్టారు. చదువుకున్న రోజుల్లో చేసిన అలర్లను గుర్తు చేసుకుంటూ చిందులేసిన వారి అవధులేకుండా పోయింది. అప్పటి ఉపాధ్యాయులు రామకృష్ణ, కిరణ్మయి, రాజు, శ్రీనివాస్, వెంకటరమణ, వీరయ్యనాయుడులకు ఘనంగా సత్కరించుకున్నారు. పాఠశాల అభివృద్ధి తమ వంతు కృషి చేస్తామన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల మండలంలో కింతలి జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఉదయం పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తాను చదివిన పాఠశాలకు, జన్మ స్థలానికి, తల్లిదండ్రులకు మంచిపేరును తీసుకొచ్చినప్పుడే విద్యార్థులకు గుర్తింపు ఉంటుందన్నారు. ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని ఆమె కోరారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఈ విద్యార్థులను చూసి మరింత బాగా చదువుకొని అభివృద్ధి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.ప్రసాదరావు, విజయకుమార్, నాయుడు, చంద్రకళ, జయలక్ష్మి, ప్రవీణ్, సాంతో పాల్గొన్నారు.

ఉపాధి డబ్బులు అందలేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిత

నక్కపల్లి, న్యూస్‌లీడర్:
ఉపాధి పనులు చేస్తున్నామని, వాటికి కూలి డబ్బులు అందలేదని స్థానిక శాసన సభ్యులు వంగలపూడి అనితకు కాగిత ఎస్సీ మహిళలు ఫిర్యాదు చేశారు. మండలంలోని కాగిత గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన దళితతేజం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనితతో కూలీలు తమ బాధలను వినిపించారు. త్వరలో దీనిపై సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతే కాకుండా ఎస్సీ కాలనీలో చెత్తవేయడానికి చెత్తకుండీలు లేవని, డ్రైనేజీలు కూడా లేవని ఎస్సీ మహిళలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా ఎస్సీ కాలనీల అభివృద్ధి చేసే బాధ్యత అధికారులకు ఉందని, దీనిపై గ్రామ కార్యదర్శి చర్యలు తీసుకొని గ్రామంలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి కావలసిన నిధులు ఇస్తున్నారని, వీటిని ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు. అనంతరం శ్రీలక్ష్మి డ్వాక్రా గ్రూపు లక్షా 30వేల రూపాయల చెక్కును అందజేశారు. దీని ద్వారా గ్రూపు సభ్యులు అభివృద్ధి చెందాలని ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య, జెడ్పీటీసీ వెంకటరమణ, వైస్ ఎంపీపీ వై.రమణ, మండల సలహాదారు బొల్లి రాజు, మండల టీడీపీ అధ్యక్షుడు కె.నూకరాజు, కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎంపీటీసీ వరలక్ష్మి, పార్టీ నాయకులు ఎ.గణేష్, కొండబాబు, పొర్లయ్య, కె.బుజ్జి పాల్గొన్నారు.

ఫైబర్ గ్రిడ్ సేవలు ప్రారంభం


ఫైబర్ గ్రిడ్ సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బూడి

చీడికాడ, న్యూస్‌లీడర్:
మండలంలోని ఓం నమశ్శివాయ కేబుల్స్ ఆధ్వర్యంలో ఫైబర్ గ్రిడ్ సేవలను మంగళవారం మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూడి మాట్లాడుతూ జిల్లాలోనే రెండవ (ఫైబర్ గ్రిడ్ సేవలను చీడికాడలోనే అమలు చేస్తున్నారని, ప్రజలందరూ ఈ సేవలను మరింతంగా వినియోగించు కోవాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా ఫైబర్ గ్రిడ్ మేనేజర్ వి.భానుప్రకాష్ మాట్లాడుతూ 149 రూపాయలకే 250 హెచ్‌డీ ఛానల్స్, ఇంటర్నెట్ కనెక్షన్ లభిస్తుందని, త్వరలోనే ఈ సేవలను అన్ని మండల కేంద్రాలకు, అన్ని గ్రామాలకు విస్తరిస్తా మన్నారు. ఎంపీడీవో, తహశీల్దార్ తదితర ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రజలందరూ ఈ ఫైబర్ గ్రిడ్ కనెక్షన్ తీసుకొని మరింత మెరుగైన ప్రసారాలను పొందవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర అప్పా రావు, ఓం నమశ్శివాయ కేబుల్ ఆపరేటర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి


ధర్నా చేస్తున్న కార్మికులు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
వెల్ఫేరు బోర్డులో నమోదు చేసుకున్న భవన నిర్మాణ కార్మికులందరికి సంక్షేమ చట్టం ద్వారా గుర్తింపు కార్డులు అందించాలని, పెండింగు క్లయిమ్‌లను పరిష్కరించాలని మంగళవారం సంస్థ కార్యాలయం వద్ద విశాఖజిల్లా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ వెల్ఫేరు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, పెండింగు సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నుంచి అక్రమంగా తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని, ప్రమాదమరణం, సహజ మరణం, అంగ వైకల్యాలకు సంబంధించిన క్లయిమ్‌లను చంద్రన్న భీమా నుంచి కాకుండా నేరుగా బిల్డింగు వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారానే అమలు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన కార్మికులను కూడా వెల్ఫేరు బోర్డులో కొనసాగించాలని, వారి కుటుంబాలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నిర్మాణ కార్మికులకు వృద్ధాప్య, వితంతు, అంగవైకల్య పింఛను, కార్మికుల పిల్లల చదువులకు స్కాలర్‌షిప్‌లు, వైద్యం, గృహ నిర్మాణాలకు సంబంధించిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలతో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.రాము, కోశాధికారి కె.ఈశ్వరమ్మ, దారబోయిన వీరభద్రరావు, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

22న ఈబీసీ ఇంటర్వ్యూలు

రోలుగుంట, న్యూస్‌లీడర్: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 22వ తేదీన ఈబిసి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ కె.శచీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యర్థులు ఈబిసి కుల ధృవీకరణపత్రం, పదో తరగతి మార్కుల జాబితా, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు జెరాక్స్‌లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆమె సూచించారు.

21న బల్లిపాలెంలో వైఎస్సార్ విగ్రహావిష్కరణ

రోలుగుంట, న్యూస్‌లీడర్: ఈ నెల 21న మండలంలోని బల్లిపాలెం గ్రామంలో స్థానికులు ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు ఆ పార్టీ స్థానిక నాయకులు తెలిపారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి కరణం ధర్మశ్రీ కార్యక్రమానికి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని, మండలంలోని పార్టీ శ్రేణులు, అభిమానపులు అధిక సంఖ్యలో పాల్గని విజయవంతం చేయాలని కోరారు.

అస్తవ్యస్థంగా కాలువలు, రోడ్లు


సిమెంట్ ఫలకలేక ప్రమాదభరితంగా బజరువద్ద కల్వర్టు

కశింకోట, న్యూస్‌లీడర్:
మండల కేంద్రం కశింకోటలో రోడ్లు, కాలువలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. పంచాయతీ రోడ్డు నుంచి బ్యాంకుకు వెళ్లే రోడ్డులో బజారు వద్ద ఉన్న కల్వర్టుపై వేసి ఫలకలు పోయి గోతులుగా ఏర్పడి వాహనదారులకు ఇబ్బందిగా ఉంది. చీకటిలో వస్తే ప్రమాదాల బారిన పడుతున్నారని, గ్రామస్తులు ఆ గోతులో కర్రలు వేసి ప్రమాదాల బారిన పడకుండా చూస్తున్నారన్నారు. దీనిపై పంచాయతీకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించలేదని గ్రామస్తులు వాపోతున్నారు. అంతేకాకుండా పంచాయతీ పరిధిలో ఎక్కడిపడితే అక్కడ గోతులతో ఉండడంతో సమస్యల పరిష్కారంచేయడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. పూసర్లవీధి రామాలయం నుంచి ఎస్సీ కాలనీ నుంచి వచ్చే రోడ్డు ఒక ప్రక్క మొత్తం పాడైపోవడంతో బైకులు తప్ప ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంటుంది. ఈ రోడ్డు పూర్తి చేయాలని పంచాయతీ అధికారులను కోరినా రోడ్లను, కాలువలను పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అంటున్నారు. తక్షణమే కశింకోట ఉన్న రోడ్లను, కాలువలను పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఘనంగా దుర్గాలమ్మ పండుగ

సబ్బవరం, న్యూస్‌లీడర్: మండల కేంద్రం సబ్బవరంలో మంగళవారం శ్రీదుర్గాలమ్మ తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. వేకువ జాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దుర్గాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, దూప దీప నైవేద్యాలతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. అంతే కాకుండా భక్తులు కొంత మంది ఉచితంగా తీర్థ ప్రసాదాలు, పానీయాలను భక్తులకు పంపిణీ చేశారు. దుర్గాలమ్మ ఆలయ కమిటీ వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు చేపట్టారు. అమ్మవారిని కొలిచేందుకు పెద్ద సంఖ్యలో జనాలు తరలివచ్చారు. మేళ తాళలతో, సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలను ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది.


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

పశువులకు గాలికుంటువ్యాధి టీకాలు వేయించాలి


పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం


మునగపాక, న్యూస్‌లీడర్:
పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు వైద్యాధికారిణి రాఘవమ్మ కోరారు. మండలంలోని నాగులాపల్లి గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. పశు వైద్యాలయంవద్ద, రైతుల పాకలవద్దకు వెళ్లి పశువులకు టీకాలు వేశారు. అలాగే పశువుల వ్యాధులపట్ల రాఘవమ్మ పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఎటువంటి ఇబ్బందులున్నా వైద్యాలయంకు పశువులను తీసుకువచ్చి చికిత్సలు చేయించుకోవాలని రాఘవమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో జేవీవో సూర్యకళ, సిబ్బంది పాల్గొన్నారు.

రెండో రోజు అగ్రి బాధితుల రిలే నిరాహార దీక్షలు


రిలే దీక్షలు చేస్తున్న అగ్రి బాధితులు

మునగపాక, న్యూస్‌లీడర్:
తమ డిపాజిట్లు సొమ్ము చెల్లించాలని కోరుతూ అగ్రిగోల్డు బాధితులు, ఏజెంట్లు మునగపాకలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండవరోజు కొనసాగాయి. అగ్రిగోల్డు బాధితులకు తక్షణమే ప్రభుత్వం న్యాయం చేయాలని, సంస్థ ఆస్తులు స్వాధీనం చేసుకొని ప్రభుత్వం బాధితులను ఆదోకాలని కోరారు. మొల్లేటి గోపాలరమణ, కోరిబిల్లి రామ అప్పారావు, రంగాల మురళి, కె.తాతరాజు, ఎన్.శేషగిరిరావు, కర్రి గణేష్, పార్వతి, ఛాయాదేవి తదితరులు దీక్షలో కూర్చున్నారు. అలాగే నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. బాధితుల దీక్షకు సీపీఐ నాయకుడు పెంటకోట సత్యనారాయణ తదితరులు తమ పూర్తి మద్దతును తెలియజేశారు.

చురుగ్గా దివ్యాంగుల నమోదు



బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: దివ్యాంగుల నమోదు ప్రక్రియ మండలంలో చురుగ్గా సాగుతుంది. 0 నుండి18 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన దివ్యాంగుల వివరాలను ప్రభుత్వం విడుదల చేసిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. దీని కోసం మండలానికి 6గురు సిఆర్‌పీలను, ఇద్దరు ఐఆర్‌టీలను, 12 మంది తాత్కాలిక ఇన్‌స్పెక్టర్లను ఎంఈఓ కే.ఏ.సత్యనారాయణ నియమించారు. వీరు గ్రామాల వారీగా ఇంటింటి సర్వే చేసి ఆయా గ్రామాలలోని దివ్యాంగుల వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. మంగళవారం మండలంలోని దిబ్బిడిలో సిఆర్‌పీ జి.శ్రీనువాసరావు దివ్యాంగుల నమోదు ప్రక్రియను నిర్వహించారు.

మార్చి ఒకటి నుంచి అంగన్వాడీ కేంద్రాలకు బయోమెట్రిక్


మాడుగుల, న్యూస్‌లీడర్:
మార్చి ఒకటవ తేదీ నుంచి అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టిందని ఐసీడీఎస్ పీవో జి.అనంతలక్ష్మి అన్నారు. మంగళవారం ఉదయం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తప్పనిసరిగా సెంటర్‌లో సిబ్బంది ఉండాలన్నారు. ఏదైనా పని ఉంటే అంగన్వాడీ సెంటర్ బుక్‌లో రాసి బయటకు వెళ్లాలని చెప్పారు. జమ్మాదేవిపేట అంగన్వాడీ కార్యకర్త పార్వతిని విధులు సరిగ్గా నిర్వహించని కారణంగా శిశు సంక్షేమశాఖ అధికారులు ఆమెను పూర్తిగా విధుల నుంచి తొలగించారని చెప్పారు. కొంత మంది అంగన్వాడీ సెంటర్ల కార్యకర్తలు గ్రామాలలో నివాసం ఉండకుండా బయట ప్రాంతాల నుంచి ఆలస్యంగా వస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. కార్యకర్తలు విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తే మూడుసార్లు మెమో ఇచ్చి ఒక్కసారి ఒక్కసారి షోకాజ్ నోటీసు జారీచేసి అనంతరం విధుల నుంచి తొలగిస్తామని చెప్పారు. అంగన్వాడీ సెంటర్లకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడీ సెంటర్లపై ఫిర్యాదులుంటే నేరుగా తనను కలిసి వివరించాలని పీవో అనంతలక్ష్మి కోరారు.

సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయండి

మాడుగుల, న్యూస్‌లీడర్:
పురాతన శివాలయంగా ప్రసిద్ధిగాంచిన ఉమా భీమలింగేశ్వరస్వామి ఆలయానికి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయాలని ఆలయ పూజారి జరుగుమిల్లి సుబ్బారావు, కేజేపురానికి చెందిన సూరిశెట్టి అచ్చింనాయుడు, మళ్ల కిశోర్ కోరారు. మంగళవారం ఉదయం వారు మాట్లాడుతూ మాడుగుల, కేజేపురం గ్రామాల మధ్యలో ఉన్న శివాలయానికి రెండు గ్రామాల భక్తులు ప్రతీ సోమవారం కార్తీకమాసం మహా శివరాత్రి సమయాలలో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు. ఆలయం రహదారి మట్టితోను, రాళ్లతోను, తుప్పలతోను ఉన్న కారణంగా భక్తులు నడిచి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుంది కాబట్టి ఈ పురాతన దేవాలయానికి కూడా నిధులు మంజూరు చేసి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేసి భక్తుల ఇబ్బందులు తొలగించాలని వారు కోరుతున్నారు.


ఉమా భీమలింగేశ్వరస్వామి ఆలయం

ఘనంగా వీరాంజనేయస్వామి తీర్థం


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

మాడుగుల, న్యూస్‌లీడర్:
ఎం.కోటపాడు, ఎం.కె.వల్లాపురం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీవీరాంజనేయ తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుంచి భక్తులు ఆంజనేయస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థం సందర్భంగా ఉత్తరాంధ్ర ఎడ్ల పరుగుపందాలు, ముగ్గుల పోటీలు, బైకు స్లో పోటీలు, పందుల పోటీలు ఏర్పాటు చేసి గెలిచిన వారికి బహుమతులు అందించారు. మధ్యాహ్నం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మార్టేరు సినీ రికార్డింగు డ్యాన్సు, సరాంగధర బుర్ర కథ, డ్యాన్స్ హంగామా వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

మునగపాక, న్యూస్‌లీడర్:
పాఠశాలల్లో చదివి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఎంపీపీ దాసరి గౌరిలక్ష్మి కోరారు. మండలంలోని పల్లపు ఆనందపురంలోగల ప్రభుత్వ పాఠశాలను ఆమె పరిశీలించారు. ఇక్కడ విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మంచి భోజనం అందించేందుకు నిర్వాహకులు చొరవ చూపాలని, నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లెల సూర్యప్రకాష్‌రావు, హెచ్‌ఎం రత్నకుమారి, వైసీపీ మండలశాఖ అధ్యక్షుడు మళ్ల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ